



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08


## కల్తీ లిక్కర్ ఎన్-బ్రాండ్

**కల్తీ మద్యంపై జిల్లా వ్యాప్తంగా వైసీపీ నిరసన ర్యాలీలు**

**పెద్దఎత్తున పాల్గొన్న నేతలు.. కార్యకర్తలు**




కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: కల్తీ మద్యంపై వైసీపీ పోరుబాట పట్టింది. ఆ పార్టీ శ్రేణులు రోడ్డెక్కారు. అధిష్టానం పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా నిరసన ర్యాలీలు చేపట్టారు. సోమవారం కడపనగరంలో మాజీ డీసీఎం ఎస్.బి. అంజాద్ భాష, అన్నమయ్య జిల్లా పరిశీలకులు కే.సురేష్ బాబు, ఇన్చార్జి మేయర్ ముంతాజ్ బేగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ..వార్త 2వ పేజీలో

## నిరవధిక.... సమ్మెకు సై

ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:



8లో



## పంచాయితీల్లో పవన్ ప్రక్షాళన

పవన్ కల్యాణ్ ఆలోచనలో ఉన్న 'పల్లె పాలనలో ప్రజా భాగస్వామ్యం' ఇప్పుడు ప్రభుత్వ విధానంగా మారింది.

**వైసీపీ విధానాలకు స్వస్తి**

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో పంచాయతీల పరిపాలనా వ్యవస్థలో నూతన సంస్కరణలకు అడుగుపడింది. గ్రామ పంచాయతీల్లో క్లస్టర్ వ్యవస్థను రద్దు చేసి, వాటిని స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా మార్చి బలోపేతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పంచాయతీల్లోనూ ప్రజలకు పట్టణ తరహా సేవలు అందించే నూతన విధానం త్వరలో అమలులోకి రానుంది. జిల్లాలోని 557 గ్రామ పంచాయితీలను మూడు గ్రేడ్స్‌గా విభజిస్తారు. ఆ మేరకు జిల్లా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఎన్నికలకు ముందే ఈ ప్రక్రియ ప్రారంభంకానుంది.

గ్రామపంచాయతీల పరిపాలనా వ్యవస్థలో సంస్కరణలకు ఇటీవలే మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్, ఆ శాఖ ఉన్నతాధికారులు, నిపుణులు అధ్యయనం చేసి రూపొందించిన ప్రతిపాదనలకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్త విధానం ప్రకారం గ్రామ జనాభా, ఆదాయానికి తగ్గ సిబ్బంది అందుబాటులో ఉండేలా పంచాయతీ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించనున్నారు. వార్షికాదాయం ఆధారంగా గత ప్రభుత్వ హయాంలో వర్గీకరించిన క్లస్టర్ విధానానికి స్వస్తి పలికారు. కొత్త విధానంలో మొత్తం పంచాయతీలను స్పెషల్‌తోపాటు మరో మూడు గ్రేడ్లుగా మిగతా 2పేజీలో

- పంచాయితీ క్లస్టర్ వ్యవస్థ రద్దు
- ప్రతి గ్రామ పంచాయతీకి స్వతంత్ర పరిపాలన వ్యవస్థ
- జనాభా, ఆదాయ ప్రాతిపదికన మూడు గ్రేడ్లుగా పంచాయితీల విభజన
- ఎన్నికలకు ముందే అమలులోకి తెచ్చేందుకు యత్నం
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవ



## తీవ్ర విషాదం

**గూడ్స్ రైలు కిందపడి కుటుంబం ఆత్మహత్య**

**భార్యాభర్త, 18 నెలల చిన్నారి మృతి**

**గుండెపోటుతో మరణించిన మృతుడి నానమ్మ**

కడవ బ్యూరో - మేజర్‌న్యూస్

కడప నగరంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కుటుంబ కలహాలతో భార్యాభర్తలు బిడ్డతో గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అదే సమయంలో.. వాళ్లను మందలించిన ఇంటి పెద్ద గుండెపోటుతో కన్ను మూసింది. 2లో

## అర్జీదారులు సంతృప్తి చెందేలా... నాణ్యమైన పరిష్కారం

**జాయింట్ కలెక్టర్ అధితి సింగ్**



కడప ప్రతినిధి మేజర్‌న్యూస్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ అధికారులను ఆదేశించారు 2లో

## న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ లక్ష్యం

వై.వి.యు.వి.సి. ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్



8లో

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
మంగళవారం
14 అక్టోబర్ 2025

# పంచాయితీల్లో పవన్ ప్రక్షాళన

(మొదటి పేజీ తరువాయి)

విభజించనున్నారు. పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారి- పీడీఓగా పేరు మార్చుతున్నారు. కొత్త విధానంలో ప్రజలకు మెరుగైన సేవలతో పాటు సిబ్బందికి ఎప్పటికప్పుడు పదోన్నతులు లభించనున్నాయి.

గ్రామ పంచాయతీలు స్వతంత్రంగా పని చేసేందుకు వీలుగా చేసిన ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించడంతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ తదుపరి చర్యలకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం జిల్లాలో 557 గ్రామ పంచాయితీలుండగా 225 మంది గ్రేడ్-1 నుంచి 4 గ్రామ కార్యదర్శులున్నారు. 427 గ్రామ సచివాలయాలున్నాయి. 321 మంది గ్రేడ్-5 పంచాయితీ కార్యదర్శులు పని చేస్తున్నారు. ఈ పంచాయితీలను మూడు గ్రేడ్స్‌గా విభజిస్తారు.

10 వేలకు పైగా జనాభా, కోటి రూపాయల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం కలిగిన పంచాయతీలను స్పెషల్ గ్రేడ్ విభాగంలో చేర్చనున్నారు. అలాగే 5 వేలకు పైగా జనాభా కలిగిన గిరిజన ప్రాంతం కూడా స్పెషల్ గ్రేడ్ కిందికే రానుంది. 3 వేల నుంచి 10 వేల లోపు జనాభా ఉండి, 30 లక్షల నుంచి కోటి వార్షిక ఆదాయం ఉండే మండల కేంద్రంలోని పంచాయతీని ప్రథమ గ్రేడ్‌గా పరిగణించనున్నారు. 2 వేల 500 నుంచి 5 వేల జనాభా ఉండే మండల కేంద్ర గిరిజన పంచాయతీనీఈ కేటగిరీలోకే చేర్చనున్నారు. 2 నుంచి 3 వేలలోపు జనాభా ఉండే పంచాయతీని, 15 వందల నుంచి 2 వేల 500 లోపు జనాభా ఉండే గిరిజన పంచాయతీని ద్వితీయ గ్రేడ్‌గా పరిగణించనున్నారు.

ఇక 2 వేల లోపు జనాభా కలిగిన పంచాయతీలు, 15 వందల లోపు జనాభా కలిగిన గిరిజన పంచాయతీలను తృతీయ గ్రేడ్ కేటగిరీలోకి చేర్చనున్నారు. స్పెషల్, గ్రేడ్-1 పంచాయతీలను పట్టణ తరహా సేవలందించే రూర్బన్ వ్యవస్థగా తీర్చిదిద్దనున్నారు. వీటిలో పురపాలక తరహాలో పరిపాలన, గ్రామీణ ప్రణాళిక, ప్రజారోగ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, ఇంజినీరింగ్ విభాగాలు ఏర్పాటు చేస్తారు. పురపాలక తరహాలోనే ఇళ్లు, భవనాల నిర్మాణానికి అనుమతులు, అక్రమ నిర్మాణాల నియంత్రణకు పంచాయతీల్లో కంట్రీ ప్లానింగ్ ఎగ్జిక్యూటివ్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రణాళిక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

గ్రేడ్-1 పంచాయతీల్లో పనిచేస్తున్న కార్యదర్శుల వేతనశ్రేణి పెంపుతోపాటు డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి క్యాడర్‌లో పదోన్నతి కల్పించనున్నారు. వీరిని రూర్బన్ పంచాయతీల్లో నియమిస్తారు. వీరితో పాటు జూనియర్ అసిస్టెంట్ కమ్ బిల్ కలెక్టర్ల శ్రేణిని పెంచి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించనున్నారు. మినిస్టీరియల్, క్షేత్రస్థాయి సిబ్బంది పోస్టుల మధ్య పరస్పర ఉద్యోగోన్నతులకు అవకాశం కల్పించనున్నారు.

**సంస్కరణలతో నూతన ఒరవడి..**

ఈ సంస్కరణలతో గ్రామ పంచాయతీలు స్వతంత్రత, పారదర్శకత, సాంకేతికత కలగలిపిన కొత్త దశలోకి ప్రవేశిస్తున్నాయి. పవన్ కల్యాణ్ ఆలోచనలో ఉన్న పల్లె పాలనలో ప్రజా భాగస్వామ్యం ఇప్పుడు ప్రభుత్వ విధానంగా మారింది. ఈ మార్పులు పల్లె స్థాయిలో పరిపాలనకు కొత్త ఉత్సాహం నింపనున్నాయి. ప్రతి గ్రామ పంచాయతీ ఇప్పుడు స్వయం పాలనతో ముందుకు సాగబోతోంది. ప్రజలతో దగ్గరగా ఉన్న ప్రభుత్వ పాలన అదే ఈ సంస్కరణల ప్రధాన లక్ష్యం.

## కడపలో తీవ్ర విషాదం

(మొదటి పేజీ తరువాయి)



ఆర్పీఎఫ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో కడప రైల్వే స్టేషన్ – కృష్ణాపురం మధ్యన మూడో నంబర్ ట్రాక్‌పై ఓ కుటుంబం వేగంగా వస్తున్న గూడ్స్ రైలుకు ఎదురుగా నిల్చుని ఆత్మహత్యకు పాల్పడింది. రైలు ఢీకొట్టడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతులు శంకరాపురంకు చెందిన శ్రీరాములు (30) శిరీష(30), రిత్విక్ (1)గా గుర్తించారు. మృతదేహాలను రిమ్స్‌కు తరలించారు. అయితే, భార్యాభర్తలు శ్రీరాములు–శిరీష గొడవ పడుతుండటంతో నానమ్మ సుబ్బమ్మ మందలించినట్లు తెలుస్తోంది. దీంతో ఇంటి నుంచి భార్య శిరీష, కొడుకు రిత్విక్ తో శ్రీరాములు వెళ్లిపోయాడు. మనవడు భార్య పిల్లలతో వెళ్ళిపోగానే నానమ్మ గుండె పోటుతో మృతి చెందింది. ఇక, భార్యా, కొడుకుతో శ్రీరాములు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనలో 18 నెలల చిన్నారి రిత్విక్ మృతి చెందడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు విచారణ చేపట్టారు. ఈ విషాదకర ఘటన నగరంలో సంచలనంగా మారింది.

## కల్తీ లిక్కర్ ఎన్-బ్రాండ్

(మొదటి పేజీ తరువాయి)



నగరంలోని ప్రకాష్ నగర్ నందు ఎక్సైజ్ శాఖ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంజాద్ భాష, సురేష్ బాబు మాట్లాడుతూ.. కల్తీ మద్యంతో కూటమి ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. ఈ కల్తీ మద్యం పై సీబీఐ తో విచారణ చేయించాలని వారు డిమాండ్ చేశారు. మహిళల తాళిబొట్లు తెంపడానికే ఈ నకిలీ మద్యం తీసుకొచ్చారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అడ్డంగా దొరికిపోవడంతో చంద్రబాబు నోరు మెదపడం లేదని, పవన్ కళ్యాణ్ పత్తాలేకుండా పోయారని ఆరోపించారు. జనసేన అధినేతగా ప్రజలకు సేవ చేస్తానన్న పవన్ కళ్యాణ్, నిజంగా ప్రజల జీవితాలు బలైపోతున్న ఈ విషయంలో మాత్రం స్పందించకపోవడం బాధాకరం. "సినిమాల్లో డైలాగులు చెప్పినంతే రాజకీయం కాదు పవన్, ఇదే నిజమైన పరీక్ష" అని వైఎస్సార్‌సీపీ నేతలు విమర్శించారు. కల్తీ మద్యం వెనుక ఉన్న రాజకీయ మాఫియాను బయటపెట్టి తీరతామని వైసీపీ నేతలు చెప్పారు. ఇది సామాన్య నేరం కాదు, ఇది ప్రణాళికాబద్ధంగా జరుగుతున్న జనహత్య. దీని వెనుక ఉన్న రాజకీయ మాఫియాను, బయటపెట్టి, శిక్షింపజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, టీటీడీ బోర్డు మాజీ సభ్యులు యానాదయ్య, పులి సునీల్ కుమార్, ఆదిత్య రెడ్డి, పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, జిల్లా, నగర అనుబంధ ఇవ్వ గల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు లారీలు ఢీ



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్లలో ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఒకదానికొకటి ఢీకొన్న ఘటనలో సోమవారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని తిప్పులూరు గ్రామం ఏ కె ఆర్ ఫంక్షన్ హాల్ సమీపాన ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఒకదానికొకటి ఢీకొనడంతో డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని క్యాబిన్ ఇరుక్కుపోయిన డ్రైవర్ ను జెసిబి సహాయంతో బయటకు తీశారు. అనంతరం 108 వాహనం ద్వారా ఆస్పత్రికి తరలించారు.

## కూటమి ప్రభుత్వ విధానాలతో ప్రమాదంలో ప్రజల ప్రాణాలు

### నకిలీ మద్యం అక్రమ దారులందరూ టిడిపి బినామీలే - ప్రభుత్వ విధానాలపై నిరసన ర్యాలీలో వైకాపా నాయకులు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** లిక్కర్ వ్యవహారంలో కూటమి ప్రభుత్వ విధానాలతో ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయని, నకిలీ మద్యం వ్యవహారంలో ఉన్న వారందరూ టిడిపి బినామీ లేనని కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన ర్యాలీలో భాగంగా పులివెందుల వైకాపా నాయకులు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. పులివెందులలో నారావారి నకిలీ మద్యం విధానాలతో ప్రజల ప్రాణాలు హరిస్తున్నాయని పేర్కొంటూ వైకాపా నాయకుల ఆధ్వర్యంలో స్థానిక ఓల్డ్ ఎమ్మెల్యే కార్యాలయం నుండి ప్రధాన కూడళ్ల నుండి ఎక్సైజ్ మరియు ఆర్డీవో కార్యాలయం వరకు ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ర్యాలీగా వెళ్లి కూటమి ప్రభుత్వ మద్యం విధానాలపై సమీక్షించాలంటూ ఎక్సైజ్ అధికారులకు మరియు ఆర్డీవోకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం ఘటనలు అనేక చోట్ల పునరావృతం అవుతున్నాయని వాటి విచారణ మాత్రం అంతంతమాత్రంగానే కొనసాగుతున్నాయని ప్రజల ప్రాణాలతో ఆడుకోవడం కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం మంచిది కాదని, వైకాపా హయంలో రూపుదిద్దుకున్న ప్రభుత్వ మద్యం షాపులను ఉద్దేశపూర్వకంగా తొలగించి వాటి స్థానంలో టిడిపి అనుచర వర్గానికి సిండికేట్లకు అనుమతులించి ఇప్పుడు బెల్టు షాపులు, పర్మిట్ రూములు, ఇల్లీగల్ లిక్కర్ వ్యాపారాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఇప్పటికైనా ఎక్సైజ్‌శాఖ కన్నులు తెరిచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైన్ షాపులు, బార్లు, బెల్ట్ షాపులు, పర్మిట్ రూములలో విస్తృత తనిఖీలు చేపట్టి అక్రమార్కులపై తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్ కోడి రమణ, లింగాల బాబు, కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న, లక్ష్మీ భార్గవి, రసూల్, సోఫాల వీరా, కో ఆప్షన్ చంద్రమౌళి, రామ లక్ష్మణ్ రెడ్డి, దాసరి చంద్రమౌళి, సుజాత మరియు ఇతర వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అనుమతి లేని ఆసుపత్రి

## నిర్వాహకుడు అరెస్ట్

**వేంపల్లె సీఐ టి.నరసింహులు**

**వేంపల్లె మేజర్‌న్యూస్:** అనుమతి లేని ఆసుపత్రి నిర్వాహకుడిని అరెస్ట్ చేసినట్లు వేంపల్లె సీఐ టి.నరసింహులు వివరాలు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే స్థానిక కడప రోడ్డులోని అరుణ ప్రైవేటు ఆసుపత్రిని ప్రభుత్వపరమైన ఎలాంటి అనుమతి లేకుండా నిర్వాహకుడు, హోమియోపతి డా. విజయ కుమార్ అల్లోపతి వైద్యం, స్కానింగ్, కాన్పులు చేస్తూ ఉన్న కేసులో అరెస్టు చేశారు. ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో పట్టణ శివారులోని ఎన్టీఆర్ సర్కిల్ లో అరెస్ట్ చేసి సోమవారం పులివెందుల కోర్టుకు రిమాండ్ కి పంపారు. గతనెల 11న డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.ఖాజా మొహిద్దీన్ అరుణ హాస్పిటల్‌ని తనిఖీ నిర్వహించారు. కాన్పులు, అల్లోపతి వైద్యం చేస్తు న్నందున ఆపరేషన్ థియేటర్, ఓపి రూమ్ లను సీజ్ చేశారు. ఈనెల 11న తిరిగి తనిఖీ చేయగా ఇద్దరు గర్భిణీ స్త్రీలకు కాన్పులు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. అలాగే ఓపి రూమ్‌కి వేసిన సీల్ ని కూడా తీసేశారు. హోమియోపతి వైద్యుడు విజయ్ కుమార్, అతని భార్య అరుణ లు ఇద్దరు కలిసి గత ఎనిమిదేళ్ల నుంచి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఆసుపత్రిని నడుపుతున్నారు. ఫోర్జరీ డాక్యుమెంట్ ద్వారా వాల్యుబుల్ సెక్యూరిటీ డాక్యుమెంట్ గా తయారు చేసుకుని, వైద్యం చేసేందుకు అన్ని అర్హతలు ఉన్నట్లు ప్రజలను నమ్మించి తక్కువ డబ్బులకే వైద్యం, కాన్పులు చేస్తామని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. సదరు ఆసుపత్రి పేరుతో లెటర్ హెడ్ లు, సీల్‌లు కూడా తయారు చేసి ఉపయోగిస్తున్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం కలెక్టరేట్‌లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్‌లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. చక్రాయిపేట మండలం కుప్పం తాండకు చెందిన ఉపేంద్ర నాయక్ దాదాపు 300 మంది గిరిజనులు ఈ తాండలో నివసిస్తున్నామని మా గ్రామం నందు నెట్వర్క్ సరిగా పని చేయడం లేదని సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం అర్జీని సమర్పించారు. కడప బాలాజీనగరకు చెందిన నరసింహా రావు ఎంఓసి కొరకు అర్జీసమర్పించానని, త్వరితగతిన ఎన్ఓసి ఇప్పించాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కారకవేదికలో అర్జీని సమర్పించారు.

# ప్రజాసేవే నాయకుల ధ్యేయం

**ఆ సేవలను గుర్తిస్తూ మరోసారి అవకాశం**
**జనసేన నేత దాసరి రవిశంకర్**



వేంపల్లె, మేజర్‌న్యూస్: ప్రజాసేవే నాయకుల ప్రధాన ధ్యేయమని, ఆ సేవలను గుర్తిస్తూ అధిష్టానం మరోసారి అవకాశం కల్పించడం సంతోషకర మని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో మరోసారి మండల కన్వీనర్‌గా నియమితులైన రామముని రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేమాకుమార్‌లను శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని టిడిపి అధిష్టానం గుర్తించి వారికి పదవులు ఇవ్వడం సుభ సూచికమని, కన్వీనర్ రామమునిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేమాకుమార్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతానికి విశ్వాసం ఉందని అభిప్రాయపడ్డారు. మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి నడిపించాలని కోరారు. అలాగే కన్వీనర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మరోసారి ఈ అవకాశం కల్పించిన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. వేంపల్లె మండలాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్, శ్రీను, పీరా, ఫయాజ్, జబిబుల్లా, సుధాకర్ రెడ్డి, శివసాగర్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది

**సోమవారం ఉదయం 11 గంటలైనా తెరుచుకోని సచివాలయం తలుపులు**



**ఖాజీపేట మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఖాజీపేటలోని ఖాజీపేట- 2 సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని, సమయానికి సచివాలయం తలుపులు తెరవడం లేదని ప్రజలు వాపోతున్నారు. సచివాలయం తహశీల్దారు, ఎంపీడీఓ కార్యాలయాల సమీపంలోఉందని ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉంటుందన్న ఆలోచన కూడా లేకుండా సచివాలయ ఉద్యోగులు వ్యవరిస్తున్నారని సచివాలయ పరిధిలోని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు వేళకు హాజరుకావడం లేదని గతంలో కూడా జిల్లా స్థాయి అధికారులు సచివాలయాన్ని తనిఖీ చేసి సిబ్బంది పనితీరు,సమయపాలనా తీరుపై మండిపడిన సందర్భాలు ఉన్నాయి. సోమవారం ఉదయం 11గంటలు కావస్తున్న సచివాలయానికి తలుపులు తీయలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని ఎంపీడీఓ దివిజాసంపతి తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం విధించిన సమయాలను పాటిస్తూ సక్రమంగా సేవలు అందించాలన్నారు.

# ఎరువుల,విత్తనాల దుకాణలు తనఖీ

**ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయించాలి**
**వ్యవసాయఅధికారి అమరనాధరెడ్డి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరులోని విత్తనాల దుకాణాలను, రసాయనిక ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి అమరనాథ్ రెడ్డి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు దుకాణాల్లో మినుములు, నూగులు, మొక్కజొన్న, వివిధ రకాల విత్తనాలకు సంబంధించిన శాంపిల్స్ ను సేకరించారు. వీటిని ప్రభుత్వ ల్యాబ్ కు పంపుతున్నట్లు తెలిపారు. విత్తనాలు ప్రభుత్వం నిర్ణయించిన మేరకు విక్రయించాలని తెలిపారు . అక్కడి నుండి వచ్చిన నివేదికలను పరిశీలించి ఏవైనా లోపాలు ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణదారులు, విత్తనాలను, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రసాయనిక ఎరువులను, విత్తనాలను విక్రయించాలని, ఎక్కువ ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్టాక్ బోర్డు, రిజిస్టర్లును పరిశీలించారు.

# ఫిర్యాదు దారులకు న్యాయం చేయండి

**అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు**




కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు పోలీసు అధికారులను ఆదేశించారు. కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలతో అదనపు ఎస్పీ మాట్లాడి వారి ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్. సుధాకర్ తదితరులు, పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ అవగాహన కొరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ

**పేద ప్రజల ఆదాయ వనరులు సమకూర్చడం కోసమే సూపర్ జీఎస్టీ..**
**దసరా సందర్భంగా సామాన్య ప్రజల కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రకటన**
**బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్**



**బద్వేల్ మేజర్‌న్యూస్:** సూపర్ జీఎస్టీపై పట్టణంలోని ప్రజలకుఅవగాహన కొరకు ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు ప్రజలు ఆధ్వర్యంలో సోమవారంభారీ ఎత్తున బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేవి నవరాత్రుల సందర్భంగా పేద ప్రజలు నిత్యావసర సరుకుల పై అధికంగా జీఎస్టీ కట్టి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఉద్దేశంతో మధ్యతరగతి కుటుంబాలు పండుగ నుంచి జిఎస్టి పన్ను ద్వారా ఇబ్బందులు గురికాకూడదని ఉద్దేశ్యముతో భారీగా నిత్యావసర సరుకులు గృహ పో అలంకరణ వస్తువులకు పై జీఎస్టీ భారాన్ని తగ్గించారన్నారు. అందులో భాగంగా గత నాలుగు వారాల నుంచి సూపర్ జీఎస్టీ పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు పాఠశాల నందు అదే విధంగా వ్యాపార సంస్థల యందు ప్రజలకు సూపర్ జిఎస్టి వల్ల కలుగు లాభాలను వివరిస్తూ కార్యక్రమాలు చేపట్టారు.

# పారిశుధ్య కార్మికులకు కిట్లు పంపిణీ



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చెన్నూరులో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు సోమవారం సర్పంచ్ సిద్దిగారి వెంకట సుబ్బయ్య, డిప్యూటీ ఎంపీడీవో సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి లు శానిటేషన్ సేఫ్టీ కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వారికీ కావాల్సిన యూనిఫామ్, గ్లౌజ్ లు,ఐడెంటిటీ కార్డ్స్,సేఫ్టీ కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. వారికీ పారిశుద్ధం నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించచినట్లు తెలిపారు.ఈ కిట్లను ప్రతి పారిశుద్ధ కార్మికుడు ధరించాలని సూచించారు.

# ఎర్రగుంట్లలో 15 టపాసుల దుకాణాలకు అనుమతులు

ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: స్థానిక మున్సిపల్ పరిధిలో దీపావళి పండుగను పురస్కరించుకొని ఈమారు 15 టపాసుల దుకాణాలకు అనుమతులు ఇచ్చారు. గత ఏడాది ఇక్కడ 14 దుకాణాలు ఉండేవి ప్రస్తుతం వీటి సంఖ్య 15 కు చేరుకోవడం జరిగింది. మండల పరిధిలోని చిలమకూరు కలమల్ల గ్రామాలలో ఒక్కొక్కటి చొప్పున టపాసుల దుకాణాలు విక్రయాలు కొనసాగించనున్నాయి. మూడు ప్రభుత్వ శాఖల అనుమతులతో ఈ టపాసుల దుకాణాలు తమ వ్యాపారాలను కొనసాగించడం జరుగుతుందని స్థానిక రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.

## ఎస్పీ నచికేత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పుత్తా



**కడప, మేజర్‌న్యూస్:** టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సోమవారం కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా ఎస్పీకి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం జిల్లా తాజా పరిస్థితులు, ప్రజా సమస్యలు, శాంతిభద్రతల అంశాలపై ఇద్దరూ సుదీర్ఘంగా చర్చించారు..

# ఇక్కడే చదువు.... ఇక్కడే కొలువు




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2007-08 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన చంద్రకాంత్ తాజాగా డీఎస్సీలో విజయం సాధించి ఇదే పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్గా విధుల్లో చేరడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ 2 రామాంజనేయరెడ్డి కొనియాడారు. సోమవారం ఈ పాఠశాలలో కొత్తగా ఇరువురు ఫిజికల్ డైరెక్టర్ తో పాటు క్లస్టర్ ఆంగ్ల భాష ఉపాధ్యాయురాలుగా మరొకరు బాధ్యతలు స్వీకరించారు. వీరిలో ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన బాలాజీ అనూష ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ తిరుపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు తుపాకుల చంద్ర ఓబుల రెడ్డి పాల్గొన్నారు.


## ఫారం నెం. URC 2

కంపెనీల చట్టం, 2013 లోని అధ్యాయం XXI యొక్క పార్ట్ I కింద రిజిస్ట్రేషన్ గురించి నోటీసు ఇచ్చే ప్రకటన, కంపెనీల (రిజిస్టర్ చేయడానికి అధికారం) నియమాలు, 2014 లోని సెక్షన్ 374(B) మరియు నియమం 4(1) ప్రకారం)

1. కంపెనీల చట్టం 2013 లోని సెక్షన్ 366 లోని సబ్-సెక్షన్ (2) ప్రకారం, దీని నుండి పదిహేను రోజుల తర్వాత కాని ఇకపై ముప్పై రోజుల గడువు ముగిసేలోపు సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (CA), ICA ప్లాట్ నెం. 6,7,8, సెక్టార్ 5, IMT మనేసర్, డిస్ట్రిక్ట్ గుర్గావ్, హర్యానా-122050 లోని రిజిస్ట్రారుకు M/s.Siddartha Constructions ఒక భాగస్వామ్య సంస్థను కంపెనీల చట్టం 2013 లోని చాప్టర్ XXI యొక్క పార్ట్ I కింద, షేర్ల ద్వారా అనుకరించబడిన కంపెనీగా నమోదు చేయవచ్చు. ఇందుమూలంగా తెలియజేస్తున్నాము.
2. కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు కింది విధంగా ఉన్నాయి:

రోడ్డు పనులు, కాలువ పనులు, భవనాల నిర్మాణం, వంతెనలు మరియు రైలు పనులు మొదలైన నిర్మాణ స్వభావం గల అన్ని రకాల కాంట్రాక్టు పనుల వ్యాపారాన్ని మరియు అనుబంధ స్వభావం గల మరియు భాగస్వాములు ఎప్పటికప్పుడు అంగీకరించే ఇతర వ్యాపారాలను కొనసాగించడం.

3. ప్రతిపాదిత కంపెనీ యొక్క ముసాయిదా మెమొరాండమ్, మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని H.No. 4-14-44-4, కడప, మెయిన్ రోడ్, పులివెందుల, YSR కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్-516390 వద్ద ఉన్న కార్యాలయంలో తనిఖీ చేయవచ్చు.
4. ఈ దరఖాస్తుపై అభ్యంతరం వ్యక్తం చేసే ఎవరైనా తమ అభ్యంతరాన్ని సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC) ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA). ప్లాట్ నెం. 6,7,8, సెక్టార్ 5. IMT మనేసర్, డిస్ట్రిక్ట్ గుర్గావ్ (హర్యానా), పిన్ కోడ్-122050 వద్ద ఉన్న రిజిస్ట్రార్‌కు ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోపు, దాని రిజిస్టర్డ్ కార్యాలయంలో కంపెనీకి కాపీని అందజేయడం ద్వారా లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చు.

2025 అక్టోబర్ 14వ తేదీ.
దరఖాస్తుదారుల పేర్లు:

Sd/-
సిద్ధారెడ్డి తుమ్మల

Sd/-
శ్రీ సుధ తుమ్మల

# జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు కొనుగోలు శక్తి

**సూపర్ జీఎస్టీ, సూపర్ పొదుపు కార్యక్రమంలో - కడప ఎమ్మెల్యే మాధవి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి**






**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జిఎస్టి తో ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగిందని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణలో భాగంగా సూపర్ జీఎస్టీ-సూపర్ పొదుపు కార్యక్రమాన్ని సోమవారం పొట్టి శ్రీరాములు సర్కిల్ నుండి పాతవన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రానికి జీఎస్టీ తగ్గింపుతో రాబడి తగ్గినప్పటికీ, ప్రజలకు మేలు జరగాలని 28% ఉన్న జిఎస్టిని 18 శాతానికి తగ్గించడం జరిగిందని వారు చెప్పారు. దేశీయ ఉత్పత్తులను కొనుగోలు చేసినప్పుడే, దేశ, రాష్ట్ర ఆర్థికత పటిష్టంగా మారుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని, ఆదిశగా పాలన సాగిస్తుందని అన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలు, సూపర్ పొదుపు లక్ష్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి సుంకర శ్రీనివాస్, నగర కమిషనర్ మనోజ్ రెడ్డి, అదనపు కమిషనర్ రాకేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల టీడీపీ కార్యాలయంలో సోమవారం పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి స్వయంగా లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు మొత్తం 40 మందికి రూ. 19,24,559/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జెడ్పిటిసి మా రెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ వైద్య చికిత్సలు మరియు అత్యవసర అవసరాల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం వల్ల లబ్ధిదారుల కుటుంబాలకు కొంత ఊరట లభించి ప్రజల కష్టసుఖాలను అర్థం చేసుకుని ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సహాయహస్తం అందిస్తున్న మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి లబ్ధిదారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పులివెందుల ప్రజల సమస్యలను నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సహాయం అందేలా కృషి చేస్తున్న పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి కి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ, వార్డ్ సచివాలయ ఉద్యోగుల ప్రమోషన్లపై మంత్రుల కమిటీ ఏర్పాటును స్వాగతిసున్నాము



**కలసపాడు మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ,వార్డు సచివా లయ ఉద్యోగులకు ప్రమోషన్లు ఖరారు చేయడం మరియు మార్గనిర్దేశం చేసేం దుకు 10 మంది మంత్రుల సమూహ కమిటీ (గ్రూప్ అఫ్ మినిస్టర్స్)ని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం పై హర్షం వ్యక్తం చేస్తున్నామని గ్రామ, వార్డ్ సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేశ్వర రెడ్డి పేర్కొన్నారు. పదోన్నతుల పై ఏర్పాటు చేసిన కమిటీ కాలయాపన చేయకుండా వీలైనంత త్వరగా ఎక్కువ మందికి పదోన్నతి అవకాశం కల్పించాలని, సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ కి సమానం అయిన పే స్కేల్ ఇవ్వాలని కోరుకుంటున్నాము.అలాగే రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డ్ సచివాలయ ఉద్యోగుల ఇంటి ఇంటి సర్వే లనుండి విముక్తి కల్గించాలని, స్పష్టమైన జాబ్ చార్ట్ అమలు చేయాలని కోరుకుంటున్నాము. పదోన్నతి కమిటీ ఏర్పాటు పై రాష్ట్ర ప్రభుత్వం నకు, మంత్రుల కమిటీ కి కృతజ్ఞతలు తెలుపుతున్నాము

## చింతకొమ్మదిన్నెలో ఈ నెల 15 వ తేదీ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండల కార్యాలయం వారి ఆదేశాల మేరకు, మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 7వ తేదీ మంగళవారం జరగవలసిన సమావేశం కోరం లేని కారణంగా వాయిదా వేయడం జరిగింది కావున వాయిదా పడిన సమావేశం ఈ నెల 15.10.2015 వ తేది ఉదయం 10:30 గంటలకు మండల కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి సంబంధించి సంబంధిత మండల స్థాయి అధికారులకు నోటీసులు జారీ చేసినట్టు తెలియజేశారు. మండల స్థాయి అధికారులు తమ శాఖలతో సంబంధమైన వివరాలు/నివేదికలు ఒకే ఏ4 పేపర్ పరిమితిలో సమర్పించాలని ఆదేశించబడింది.ఈ సమావేశం లో వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖ, గ్రామీణ నీటిపారుదల, పారిశుద్ధ్య శాఖ, విద్యాశాఖ, ఉపాధి హామీ పథకం, శ్రీశిశు సంక్షేమ శాఖ, పశు వైద్య శాఖ, విద్యుత్ శాఖ, వెలుగు, గృహ నిర్మాణ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రోడ్లు భవనాలు, నీటిపారుదల శాఖల అధికారులు తప్పకుండా హాజరై, అవసరమైన నివేదికలను సమర్పించాలని కోరడమైనది. ఈ సమావేశంలో ప్రజల సంక్షేమానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలు చర్చించబడి, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు మార్గదర్శకాలు రూపొందించే అవకాశం ఉందని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## శివనామస్మరణతో మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని ఎంతో పురాత నమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్కరించుకొని మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుండి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర శివ ఆధ్వర్యంలో స్వామివారికి పంచా మృత అభిషేకం, భస్మాభిషేకం, సహస్ర " నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం ,లింగాష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తుల కు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధీకర రెడ్డి, నిర్వ హకులు మాట్లాడుతూ రానున్న కార్తీకమాసంలో శివాలయంలో ప్రతిరోజు విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతోందని అన్నారు.సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండోమెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలను పునరుద్ధరించాలి

**మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి**



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న ఆరోగ్యశ్రీ సేవలను జిల్లాలోని నెట్వర్క్ ఆసుపత్రులు నిలిపి వేశాయని, వాటిని వెంటనే పునరుద్ధరించాలని మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. జిల్లాలో 42 ప్రైవేటు వైద్యశాలలో సేవలందిస్తుండగా వాటిలో 30 ఆసుపత్రుల్లో నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల, పొద్దుటూరులోని జిల్లా వైద్యశాల ఇతర ప్రభుత్వ వైద్యశాలలో యధావిధిగా కొనసాగుతున్నాయి. ప్రైవేటు వైద్యశాలలో వివిధ ఆరోగ్య కారణాలతో ఆసుపత్రిలో చేరిన రోగులకు అప్రూవల్ వస్తే చికిత్స అందిస్తున్నారు. కొత్త రోగులకు ఓపి ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ హాస్పిటల్లో సేవలు నిలిచాయని అందులో భాగంగా జిల్లాలోని 30 వైద్యశాలలో ఆపేసారని చెప్పారు. అత్యవసర కేసులను జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి తరలించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించి వైద్య సేవలను పునరుద్దించాలని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి కోరారు.

## భక్తి శ్రద్ధలతో భాగవత సప్తాహం ముగింపు కార్యక్రమం



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల పరిధిలోని యర్రం రెడ్డిపల్లి శ్రీ హరి స్వామిమఠం లో గత 7 రోజులుగానిర్వ హిస్తున్న భాగవత సప్తాహం సోమవారం విజయవంతంగా ముగిసింది .కార్యక్రమాలను రుద్ర నవకం చమకంను పులివెందుల శ్రీ నాగ మల్లారెడ్డినిర్వ హించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో మహిళలచే కలశ ప్రదర్శనం జరిగింది. వాటిలో భాగంగా భాగవత పండితులను ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎన్ శివ ప్రకాశ రెడ్డి మాజీ ఎంపీపీ ఎన్ చంద్ర శేకర్ రెడ్డి,ని ఘన సన్మానం చే సారు .అనంతరం భక్తులకు అన్నదాన కార్య క్రమం జరిగింది.కార్యక్రమం లోస మాజం అధ్యక్షులు కర్ణ కంచిరెడ్డి ఉపాధ్యక్షులు నరేంద్ర రాయల సీమ మీడియా ఇంచార్జీ యాగంటి బాలకృష్ణారెడ్డి,సుధాకర్ రాజా గోపాల్ రెడ్డి పాల్గొన్నారు

## చింతకొమ్మదిన్నె మండలంలో రెండు రోజుల పాటు ఓ.ఎస్.ఆర్ శిక్షణ కార్యక్రమం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** మండల ప్రజా పరిషత్ చింతకొమ్మదిన్నె పరిధిలో ఓ.ఎస్.ఆర్.ట్రైనింగ్ మండల లెవెల్ శిక్షణ కార్యక్రమం అక్టోబర్ 17 మరియు 18 తేదీలలో ఉదయం 10 గంటల నుండి నిర్వహించబడనుంది. ఈ శిక్షణ కార్యక్రమానికి సర్పంచులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు తప్పనిసరిగా హాజరుకావాల్సిందిగా మండల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ కడప వారు, డి.పి.ఆర్సి. ప్రిన్సిపాల్ మరియు ముఖ్య నిర్వహణాధికారి సూచనల మేరకు ఈ శిక్షణ కార్యక్రమం ఆదేశించబడిందని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న సచివాలయ సిబ్బంది తప్పక హాజరుకావాల్సి ఉంటుంది అని స్పష్టం చేశారు. హాజరుకాని వారిపైన తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాగే శిక్షణలో పాల్గొనబోయే ప్రతిఒక్కరూ తమ ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావలని సూచించారు.

# ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవాలి

## - ఎస్టీయూఏపీ నేత సంగమేశ్వర రెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవాలని డీఎస్సీ-2025 ద్వారా ఉపాధ్యాయ బాధ్యతలు చేపట్టిన వారిని ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి సూచించారు. సోమవారం స్థానిక జడ్పీ బాలుర, ఉర్దూ ఉన్నత పాఠశాలల్లో ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం రూపొందించిన సర్వీస్ ఫైల్ ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిఎస్సీ ద్వారా పోటి ప్రపంచంలో నిలదొక్కుని సాధించిన విజయంతో బడుగు బలహీన వర్గాల పిల్లలకు గుణాత్మక విద్య సాధన, వృత్తి ధర్మాన్ని నిక్కచ్చిగా పాటించాలని కోరారు. గత ఏడు దశాబ్దాల కాలం నుంచి ఉపాధ్యాయ సంక్షేమానికి, విద్యారంగ ఉన్నతికి ఉద్యమాల ద్వారా హక్కుల కోసం ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎలుగెత్తి ఉద్యమించిందన్నారు. ఆర్థిక, సామాజిక, గౌరవప్రదమైన స్థానాల్లో నిలిచేటందుకు ఈ ఉద్యమాలే నిదర్శనమన్నారు. ఎల్లవేళలా ఎస్టీయూఏపీ సర్వీస్ పరమైన అన్ని విధాల అండగా నిలుస్తోందని, సభ్యత్వం పొంది బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు శివమునెమ్మ, ప్రసాద్, పిజీటీ రమేష్, ఎస్టీయూఏపీ నాయకులు లక్ష్మి నరసింహ, ధర్మారెడ్డి, జనార్ధన్ రెడ్డి, మహబూబ్ బాషా, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, మస్తాన్, అక్బర్, రాయుడు, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పాపాఘ్నీ నదిలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## - కాంగ్రెస్ ఇంఛార్జి దృవకుమార్ రెడ్డి - పోలీసులకు వినతిపత్రం అందజేత



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు వేంపల్లె పాపాఘ్నీ నదికి జలకళ సంతరించడం శుభపరిణామం, అయితే ప్రజలు నదిలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ దృవకుమార్ రెడ్డి కోరారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన పోలిసులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పాపాఘ్నీ నదిలో ప్రమాదకరమైన గుంతలు ఏర్పడ్డాయని, నదిని చూడాలనే ఉత్సాహం, ఈత సరదా కోసం వెళ్తే ఆ గుంతల్లో చిక్కుకునే ప్రమాదం ఉందన్నారు. నదిలోని గంతలు ఉన్న ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డు, బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలిసులను కోరామన్నారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను నదిలోకి వెళ్లకుండా జాగ్రత్త పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, రామకృష్ణ, ఉత్తన్న, వేమయ్య,,బద్రీ, రాఘవయ్య, బాషా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఏరులై పారుతున్న కల్తీ మద్యం

## వైసీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్




**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో వాడవాడలా, గ్రామ గ్రామాన కల్తీ మద్యం ఏరులై పారుతోందని వైసీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కల్తీ మద్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆదాయం త్రాగుతున్న మద్యపాన ప్రియులకు అన్యాయం జరుగుతోందని వైసిపి బీసీ సెల్ జిల్లా కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్ అన్నారు సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యదేచ్ఛగా నకిలీ మద్యాన్ని తయారు చేసి సరఫరా చేయడం వల్ల ప్రజల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయని, ఎంతోమంది అనారోగ్యానికి గురవుతున్నారని ఆరోపిం చారు. కుటీర పరిశ్రమలా తయారవుతున్న కల్తీ మద్యాన్ని తక్షణం అరికట్టి సంబంధిత నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిబిఐ విచారణ జరిపించి నిజాలు నిగ్గు తేల్చాలని రాష్ట్రంలో నారావారి సారానునిషేధించాలి అని నినాదాలు చేశారు.

# హిమాలయ వుడ్ బ్యాడ్జిను సాధించిన కడప జిల్లా స్కౌట్ మాస్టర్లకు అభినందనలు

## రాష్ట్ర కార్యదర్శి నరసింహ రావు



**పులివెందుల రురల్ మేజర్‌న్యూస్ :** భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ నేషనల్ ట్రైనింగ్ సెంటర్ , పచ్చిమర్హి, మధ్య ప్రదేశ్ రాష్ట్రం మే నెలలో హిమాలయ వుడ్ బ్యాడ్జి ఫర్ స్కౌట్ మాస్టర్ క్యాంప్ లో కడప జిల్లా నుంచి ముగ్గురు స్కౌట్ మాస్టర్లు బీ.ఖాదర్ భాష స్కూల్ అసిస్టెంట్ - గంగిరెడ్డి పల్లి , యం.వెంకట సుబ్బయ్య స్కూల్ అసిస్టెంట్ - చెన్నూరు , జె.బాల సుందరం స్కూల్ అసిస్టెంట్ - పూసలవాడ పాల్గొని వివిధ రకాల కార్యక్రమాలలో ప్రతిభ కనబరచడం జరిగినది అంతేకాకుండా వివిధ అంశాలపై , శిక్షణల పై వారి ప్రతిభ ను చూపెట్టారు. నేడు భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యాలయం వేదిక గా జిల్లా నుంచి వెళ్ళిన ముగ్గురు ఉత్తీర్ణత పొందినందున ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి నరసింహ రావు వారికి సర్టిఫికెట్లను మరియు పచ్చిమెంట్ , ఎస్ఓసి స్కౌట్ శ్రీనివాసరావు ,ఎస్టిసి గైడ్స్ ఉమాదేవి బిట్స్ను ప్రధానం చేశారు. జాతీయస్థాయిలో జరిగే ఈ క్యాంపును విజయవంతంగా పూర్తి చేసుకొని మంచి ఉత్తీర్ణత పొంది రాష్ట్రానికి విచ్చేసినందున కార్యదర్శి వారు వారికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల స్కౌట్ మాస్టర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# చింతకొమ్మదిన్నెలో సి.పి.ఆర్ అవగాహన కార్యక్రమం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశానుసారం సోమవారం చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్డియో పల్మోనరీ రీససిటేషన్ (సి.పి.ఆర్)పై అవగాహన కార్య క్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఇంచార్జి వైద్యాధికారి డా. లక్ష్మికర్ అధ్యక్షత వహించారు. గుండె ఆగిపోవడం లేదా మెదడుకు రక్తస రఫరా ఆగిపోవడం వల్ల ప్రతి ఏటా రాష్ట్రంలో వేలాది మరణాలు సంభవి స్తున్నాయని, అయితే వీటిలో చాలా వాటిని సి.పి.ఆర్ ద్వారా నివారిం చవచ్చని ఆయన తెలిపారు. ప్రమా దం సంభవించిన వేళ దగ్గరలో ఉన్న వ్యక్తులు సి.పి.ఆర్ నిర్వహించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని ఆయన వివరించారు. ఈ ప్రక్రియ శరీరానికి అవసరమైన ఆక్సిజన్‌ను మెదడుకు పంపించడంలో కీలకపాత్ర వహిస్తుందని పేర్కొన్నారు.అనంతరం స్థానిక స్టాఫ్ నర్స్ బ్యూలా ప్రజలకు మరియు నర్సింగ్ విద్యార్థులకు సి.పి.ఆర్ పద్ధతిని ప్రాక్టికల్‌గా చూపించారు. అలాగే, సి.పి.ఆర్ చేయాలంటే ఏ జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయంపై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని ప్రజలకు సేవ చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# ఫ్రూట్ జ్యూస్ దుకాణాలు తనిఖీ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పురపాలక సంఘం కమిషనర్ డీ. రాముడు ఆదేశాల మేరకు పారిశుధ్య మరియు పర్యావరణ కార్యదర్శులు పట్టణంలోని పలు ఫ్రూట్ జ్యూస్ దుకాణాలలో తనిఖీ చేపట్టారు. ఫ్రూట్ జ్యూస్ దుకాణ యజమానులు తాజా పండ్లు మరియు పరిశుభ్రమైన నీరు వాడాలని, జ్యూస్ లలో ఎటువంటి రంగులు మరియు రసాయనాలు కలప రాదని ఆదేశించారు. పాడైపోయిన పండ్లను జ్యూస్ తయారీలో వాడినను, పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నను చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని దుకాణ యజమానులను హెచ్చరించడమైనది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఫ్రూట్ జ్యూస్ యజమానుదారులు పాల్గొన్నారు.

# రైతాంగానికి అన్ని విధాల ఉపయోగపడేందుకే ఈ-నామ్ వ్యవస్థ

## ఈ-నామ్ వ్యవస్థకు రైతులు అన్ని విధాల సహకరించాలి
## పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రైతాంగానికి తాము పండించిన పంటకు అన్ని విధాల మార్కెట్ను కల్పించే చర్యల్లో భాగంగానే ఈ- నామ్ వ్యవస్థను అందుబాటులోకి తేవడం జరుగుతోందని, రైతు సోదరులందరూ ఈ-నామ్ వ్యవస్థకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ పేర్కొన్నారు. సోమవారం పులివెందుల మార్కెట్ యార్డ్ నందు మార్కెట్ యార్డు సెక్రటరీ శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ చంద్ర వర్ధన్ రెడ్డి మరియు చిన్నకుడాల సొసైటీ డైరెక్టర్ అభిలాష్ తో కలిపి మీడియా సమావేశాన్ని నిర్వహించి ఈ నామ్ వ్యవస్థ ద్వారా కూటమి ప్రభుత్వం రైతాంగానికి అందిస్తున్నటువంటి సేవలు గురించి వివరించారు. దేశవ్యాప్తంగా ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ సిస్టం ద్వారా 33 మార్కెట్లలో క్రయవిక్రయాలు జరుగుతున్నాయని వాటి ద్వారానే దేశవ్యాప్తంగా కొనుగోలుదారులు గరిష్ట ధరకు తమ ఉత్పత్తులను విస్తృతస్థాయి మార్కెట్ ద్వారా విక్రయించుకునే అవకాశం కలదని, పంటలకు సరైన ధరను నిర్ణయించడానికి పోటీ మరియు పారదర్శకమైన వ్యవస్థను అందించేందుకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులకు మంచి ధరను లభించేలా, రైతులు తమ చీని కాయలను పొలములోనే గ్రేడింగ్ వేసుకుని మార్కెట్ యార్డునకు తీసుకొని రావడం వలన మంచి ధర లభించునని, ఉత్పత్తులను కొనుగోలు చేసిన వెంటనే చెల్లింపులు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమవుతాయని, డిజిటల్ ఫ్లాట్ ఫామ్ ద్వారా లావాదేవీల ఖర్చులు తగ్గుతాయని, ఉత్పత్తులను అదే రోజు వినియోగదారునికి నేరుగా రవాణా చేయడం వలన వినియోగదారు తాజా ఉత్పత్తులను పొందేందుకు అవకాశం కలదని, మధ్యవర్తులు లేని కారణంగా రైతులకు మంచి ధర లభిస్తుందని కావున రైతాంగ సోదరులు ఈనామ్ వ్యవస్థ ద్వారా తమ ఉత్పత్తులను క్రయవిక్రయాలు నిర్వహించుకునేందుకు సహకరించాలని తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సెక్రటరీ శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ చంద్రవర్ధన్ రెడ్డి, చిన్న కులాల సొసైటీ డైరెక్టర్ కె అభిలాష్, మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ తో

## హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి భేటీ



**పులివెందుల రురల్ మేజర్‌న్యూస్ :** అమరావతి లో సోమవారం జలసౌధలో జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ బి. శ్యామ్ ప్రసాద్ ని తుంగభద్ర ప్రోజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ (పులివెందుల నియోజకవర్గం) మారెడ్డి జోగిరెడ్డి కలిసి బేటి నిర్వహించారు.ఈ సందర్భంగా, పులివెందుల నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలపై ఈఎన్సీ దృష్టికి తీసుకువచ్చారు.హెచ్ ఎల్ సి కాలువ ఆధునికీకరణ తుంగభద్ర హైలెవెల్ కెనాల్ ఆధునికీకరణ పనుల పురోగతిని వేగవంతం చేయాలని, దీని ద్వారా కాలువ చివరి భూములకు కూడా సక్రమంగా నీరు అందించే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేశారు.నీటికేటాయింపులు పులివెందుల పరిధిలోని ఆయకట్టుకు అవసరమైన నీటి కేటాయింపులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.నిర్వహణ లోపాలు కాలువ నిర్వహణలో తలెత్తుతున్న లోపాలు, తద్వారా నీరు వృథా అవుతున్న అంశాలను ఈఎన్సీ దృష్టికి తీసుకువచ్చారు.పులివెందుల నియోజకవర్గ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అసంపూర్తిగా ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని మారెడ్డి జోగిరెడ్డి ఈఎన్సీని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన బి. శ్యామ్ ప్రసాద్, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సూర్య
www.suryaa.com
KADAPA
కడప జిల్లా
మంగళవారం
14 అక్టోబర్ 2025

# బద్వేలు నగరవనం అభివృద్ధిలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలి

**ప్రజలకు ఉపయోగపడని నగరవనం ఎందుకు - నగర వనం అనే పేరుతోనిధులు కాజెసెందుకే నగరవనం పనుల**

**- సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ. మెంబర్ ఎస్. చంద్రశేఖర్**

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేలు నియోజక వర్గం గోపవరం మండలం సెంచరీ ప్లేవుడ్ ఫ్యాక్టరీ దగ్గర ప్రజలకు ఉపయోగం లేని బద్వేలు నగరవనం ఎందుకు అని నగరవనం కొరకు ఖర్చు చేసిన నిధులదు ర్వినియోగం పై విచారణ చేపట్టి అందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్రశేఖర్. అల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ (ఎ ఐ ఎస్ ఎ) జిల్లా నాయకులు బి. అనిల్ డిమాండ్ చేసారు . సోమవారం నగరవనం ను ఆ పార్టీ బృందం ఆధ్వర్యంలో పరిశీ లించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేలు పట్టణానికి 10 కిలోమీటర్ల దూరంలో సెంచరీ ఫ్యాక్టరీ ఎదురుగ రిజర్విడ్ ఫారెస్ట్ ల్యాండ్ ఉంటే అందులో సుమారు 5 ఎకరాలు పైబడి పార్క్ లాగా తయారు చేస్తున్నారని ఇప్పటికే 5,6 బోధ గుడారాలు 7,8 సిమెంట్ బెంచ్ లు ఏర్పాటు చేసి కొన్ని మొక్కలు నాటి చేతులు దులుపుకున్నారని వారన్నారు ఇప్పటికే అక్కడ సెంచరీ ప్లే వుడ్ ఫ్యాక్ట్రీ ఉండటం తో కాలుష్యం ఎక్కువయ్యి ఇప్పటికే కొన్ని మొక్కలు చచ్చి పోతున్నాయని ఫ్యాక్ట్రీ చుట్టూ పక్కల గ్రామాలలో దుర్వాసన కొడుతుంటే నగర వనంలో ప్రజలు, ఎరకంగా వాకింగ్ విశ్రాంతి తీసుకుంటారో సమాధానం చెప్పాలని వారన్నారు అదేవిదంగా నేషనల్ హైవే లో ఉండటంతో నగర వానంకు వాకింగ్ దారులు చిన్నపిల్లల విశ్రాంతి కొరకు వచ్చేందుకు ప్రజలు ప్రమాదాలు జరుగు తాయాన్ని బయపడుతున్నారని ఇప్పటికె సిద్దమ్మ పేరంటాల దగ్గర నుండి పి



పి కుంట వరకు అనేక ప్రమాదాలు జరిగి, మృత్యు వాత పడ్డారని వారు గుర్తు చేశారు బద్వేలు పట్టణం లోని శివాలయం టెంపుల్ దగ్గర వంద లాది ఎకరాల ఫారెస్ట్ ల్యాండ్ వున్నా ఇక్కడ నగరవనం ఏర్పాటు చేయకుండా 10 కిలో మీటర్ల దూరం లో నగరవనం ఏర్పాటు చేయటం కొంత మంది అధికారుల అవినీతికి పరాకాష్టగా మారిందని వారు ఏద్దేవా చేసారు తక్షణమే నగరవనం నిధులలో జరిగిన అవినీతి పై విచారణ చేపట్టి అందుకు బాధితులైన వారిపై చర్యలు తీసుకుని ప్రజలకు ఉపయోగ పడే మరోచోట ఏర్పాటు చెయ్యాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో, గోపవరం మండల కార్యదర్శి జి, రామరాజు ఏరియా కమిటి సభ్యులు కె, బాబు ఎం, విజయరావు, టి, చంద్రపాల్, ఎస్, మహబూబ్ బాషా, పాండు, శంసున్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు,

# ఆత్మబంధువులచే వృద్ధురాలికి అంత్యక్రియలు





**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** వృద్ధురాలు(75సంవత్సరాలు) మృతి చెంద డంతో వారసులు లేకపోవడంతో ఆత్మ బంధువులు ముందుకు వచ్చి సోమ వారం అంత్యక్రియలు నిర్వహి ంచారు. అంత్యక్రియలు చేయుటకు బంధు వులు కూడా ముందుకు రాలేదు. చనిపోయిన వృద్ధురాలు కుమార్తె విన్నపం మేరక శ్రీ కాశీ విశ్వనాథ సేవా సమితి ఆధ్వర్యంలో హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వ హించారు. వృద్ధురాలి కుమార్తె శ్రీ కాశి విశ్వనాథ సేవా సమితి వారికి ధన్య వాదాలు తెలిపారు. స్థానికులు కూడా వారి సేవలను కొనియాడారు.ఈ అంత్య క్రియల కార్యక్రమంలో ఆర్టీసీ కానిస్టేబుల్ గుండ్లకొండ రవి ఆర్టీసీ రిటైర్డ్ డిఎం రాంప్రసాద్ రెడ్డి లక్ష్మణ్ ,పురుషోత్తం, సివిల్ సప్లై సురేష్ తదితరులు పాల్గొన్నారు

# నూతన టీచర్లకు ఎస్టియు అభినందనలు

**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం లో నూతన ఉపాధ్యా యులుగా వివిధ పాఠశాలల యందు విధులలో చేరిన వారిని ఎస్టియు నాయకులు కలిసి అభినందనలు తెలియజేశారు. డీఎస్సీ 2025 ద్వారా నియామకాలు పొంది కలసపాడు జడ్పీ బాయ్స్ హైస్కూల్, ఎగువ రామాపురం జడ్పీ హైస్కూల్, బ్రాహ్మణ పల్లె రాజుపాలెం ప్రాథమిక పాఠశాలల యందు స్కూల్ అసిస్టెంట్లుగా ఎస్జీటీలుగా విధులలో చేరిన సుబ్బ రాయుడు, గుర్రప్ప,శ్రావణి,బాలయ్య,నాయబ్ రసూల్,వైష్ణవి, శివశంకర్, రంగనాయకులు,శివశంకర్ రెడ్డి లను ఎస్టీయూ కలసపాడు మండల శాఖ ఆధ్వర్యంలో కలిసి శాలువాతో అభినందనలు తెలియజే యడంతో పాటు,వారికి అవసరమైన సర్వీస్ రిజిస్టర్లు,వివిధ రకాల అప్లికేషన్లు, ప్రొఫార్మాలతో కూడిన సమాచారదర్శినిలను అందజే యడమైనది. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎస్టియు రాష్ట్ర,జిల్లా నాయకులు పి.రమణారెడ్డి,ఎం.శేఖర్ బాబు, ఎస్.వి. సత్యనారాయణలు మాట్లాడుతూ అన్ని వృత్తులలో కల్లా ఎంతో విలువైన ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన మీరు ధన్యులని, మన వంతు బాధ్యతగా వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేద్దామన్నారు.మన న్యాయమైన డిమాండ్లు,సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడానికి కూడా ఎస్టీయూ తో కలిసి ముందుకు సాగాలన్నారు. స్వాతంత్ర్యం రాకమునుపే ఆవిర్భవించిన నాటి నుండి ఉపాధ్యాయ,విద్యారంగ సంక్షేమమే ధ్యేయంగా,హక్కులు బాధ్యతలను రెండు కళ్ళుగా భావించి పనిచేస్తున్న




ఎస్టీయూలో సభ్యులుగా చేరాలని కోరారు. మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సి.వెంకటరెడ్డి, బి.ఎన్.వి.ప్రసాద్ లు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులకు సర్వీసు అందించడంలోనూ ఉద్యమాలు చేయడంలోనూ అదే విధంగా సామాజిక సేవలో సైతం ఎస్టియు అహర్నిశలు పనిచేస్తుందన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం నిరంకుశ ధోరణిలతో ఉపాధ్యాయ విద్యారంగం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటుందని ఆ సమస్యల పరిష్కారం కోసం ఎస్టియుతో కలిసి నడవాలన్నారు. సంఘ నాయకులుగా ముందుకు రావాలనుకునే వారికోసం ఎస్టీయూ ఒక మంచి వేదిక,అవకాశం కల్పిస్తుం దన్నారు.నూతన ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్.వి. రమణయ్య, జె మెర్సీ మాలిని సంఘ నాయకులు కె.వి. సత్యనారాయణ,కే.శ్రీనివాసులు,ఎం.వి రమణ,కమాల్, శివారెడ్డి,బ్రహ్మారెడ్డి,బాలరాజునాయక్,విజయభాస్కర్ రెడ్డి వినోద్ కుమార్ నాగిరెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో బడి, గుడి పరిశుభ్రత కార్యక్రమం




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీ పరిదిలోని ఇందిరమ్మ కాలనీలో మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం కార్యక్రమంలో భాగంగా, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సోమవారం కాలనీలోని రామాలయం లోపల, బయటి పరిసరాలను మరియు ప్రాథమిక పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక శిబిరానికి నమోదు చేసుకున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దత్తత గ్రామంలో పరిసరాలను శుభ్రం చేయడం, కాలువలను శుభ్రం చేయడం, మొక్కలను నాటడం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో ప్రశంసనీయమని అన్నారు.అలాగే "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" వంటి కార్యక్రమాల ద్వారా గ్రామ ప్రజలలో పరిశుభ్రత, ఆరోగ్యము, మొక్కల పెంపకం వంటి అంశాలపై చైతన్యం తీసుకురావాలని సూచించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఈ ప్రత్యేక శిబిరానికి అనుమతి ఇచ్చిన రాష్ట్ర ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సుధాకర్, వై.వి.యు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. వెంకట్రామిరెడ్డి, మరియు ప్రిన్సిపల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల మరియు దత్తత గ్రామానికి మధ్య వారధిలా పనిచేస్తూ తమ జ్ఞానం, శ్రమ, సేవాభావంతో గ్రామ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. అలాగే, ఈ కార్యక్రమంలో సహకరించిన మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ం డాక్టర్ మధు బాబు, డాక్టర్ వెంకటేశ్వర్లు (వెల్ఫేర్ సెక్రటరీ), బాలసుబ్బయ్య (ఎడ్యుకేషన్ సెక్రటరీ), వీరమోహన్ (సానిటరీ సెక్రటరీ) మరియు పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

# "నకిలీ మద్యం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టిన కూటమి ప్రభుత్వం!"

## వైఎస్సార్సీపీ నేత డి.వి. శశికాంత్ రెడ్డి ఆగ్రహం

**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** ప్రజల ప్రాణాల కోసం వైఎస్సార్సీపీ ఉద్యమం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం విక్రయాలు అతి వేగంగా పెరిగిపోతున్నాయని వైఎస్సార్సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డి.వి. శశికాంత్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన నేతృత్వంలో పులివెందుల పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట పార్టీ కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శశికాంత్ రెడ్డి పత్రికా ముఖంగా మాట్లా డుతూ ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి కూటమి ప్రభుత్వం నాయకులు అక్రమ మద్యం వ్యాపారం చేస్తూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు," అని ఆరోపించారు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రతి నియోజకవర్గంలో ఎక్సైజ్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించి, సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. స్వతంత్ర సిబిఐ విచారణకు డిమాండ్ నకిలీ మద్యం విక్రయాలపై ప్రభుత్వం తక్షణం స్పందించి స్వచ్ఛందంగా సిబిఐ విచారణ కోరాలని ఆయన డిమాండ్ చేశారు.ఎక్సైజ్ శాఖ కూడా "మొద్దు నిద్ర" విడిచి ప్రజల భద్రత కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు.పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా ప్రతి వీధిలో బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి నకిలీ మద్యం విక్రయించడం వల్ల నిరపరాధ ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నకిలీ మద్యం మరణాలపై ఆగ్రహం పత్తికొండ నియోజకవర్గం మద్ది కేర మండలం యడవలి



గ్రామానికి చెందిన పెద్దన్న అనే వ్యక్తి, అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణంలోని టిడిపి నాయకుడు బార్‌లో తాగిన నకిలీ మద్యం వల్ల మరణించిన ఘటనపై ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. టిడిపి నాయకులు నకిలీ మద్యం తయారీని ఒక పరిశ్రమలా మార్చారని, చిత్తూరు జిల్లా ములకలచెరువు, విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నం వద్ద దొరికిన భారీ నకిలీ మద్యం డంపులు దీనికి ప్రత్యక్ష ఉదాహరణ అని తెలిపారు.పవన్ కళ్యాణ్, నారా లోకేష్ నకిలీ మద్యం అంశంపై మౌనం పాటించడం దారుణం," అని ఆయన అన్నారు."జగనన్న ప్రభుత్వంలో నకిలీ మద్యం పై ఉక్కు పాదం మోపి ప్రజల ప్రాణాలను కాపాడిన ఘనత మా వైఎస్సార్సీపీదే," అని గర్వంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్సీపీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల కన్వీనర్లు, మహిళా నాయకులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు మరియు పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులను అభినందించిన ఎస్ టి యు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను పోరుమామిళ్ల ఎస్ టి యు మండల శాఖ ఘనంగా సన్మానించటం తో పాటు వీరికి అవసరమైన ఫాన్స్ తో కూడిన ఫైల్ ను అందించటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ టి యు నాయకులు మాట్లాడుతూ మీకు అవసరమైన సమాచారం కోసం ఎప్పుడైనా ఫోన్ చేసిన వెంటనే స్పందించే సంఘం రాష్ట్రోపాధ్యయ సంఘం అని, హెచ్ ఆర్ ఎం ఎస్ ఐ డి మరియు పిఆర్ఏఎన్ నెంబర్ త్వరగా వచ్చే లాగున కృషి చేస్తామని, ఉపాధ్యాయులకు ఎస్ టి యు ప్రాంతీయ కార్యాలయం నుండి ఉచితముగా సర్వీస్ అందిస్తామని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల శాఖ అద్యక్ష, ప్రధాన కార్యదర్శి పుల్లయ్య,జయరామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రయ్య, జిల్లా కమిటీ కన్వీనర్ అబ్దుల్ హుసేన్, రీజనల్ కో-కన్వీనర్ రమణయ్య, యస్.రౌషన్ జమీర్, ఉపాధ్యాయులు జయరాములు, వెంకట్రామిరెడ్డి, రఘు రామిరెడ్డి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నాడు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ సిపిఆర్ ప్రాముఖ్యతను వివరించారు.అనంతరం డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ, ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో ధైర్యం, బాధ్యతతో సహాయం చేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. విలువైన ప్రాణాలను రక్షించడానికి ప్రతి ఒక్కరు సిపిఆర్ పద్ధతులను తెలుసుకోవడం, సిద్ధంగా ఉండడం అవసరమని తెలిపారు.కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం, నోడల్ ఆఫీసర్ అరుణ కుమారి, సూపర్‌వైజర్స్ శోభన్ బాబు, కృష్ణ ప్రియా, స్టాఫ్ నర్స్ లక్ష్మి కాంతమ్మ, ఫార్మసీ ఆఫీసర్ కేశవయ్య, ల్యాబ్ టెక్నీషియన్ దుర్గాప్రసాద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కీర్తి, ఎఫ్ ఎన్ ఓ. శోభా,ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినికి పోస్ట్ ఆఫీస్ లో ఉద్యోగం



**కడప ఎడ్యుకేష మేజర్‌న్యూస్ :** ప్రిన్సిపల్ మరియు అధ్యాపకుల అభినందన కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో 2022 - 25 సంవత్సరములో బిఏ డిగ్రీ పూర్తి చేసిన షేక్ కౌసర్ కు భారతీయ పోస్టల్ డిపార్ట్మెంట్లో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఉద్యోగము లభించినదని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. ఉద్యోగం పొందిన కౌసర్ కౌసర్ కడప బ్రాంచ్ నందు ట్రైనింగ్ పూర్తి చేసి ప్రస్తుతము రాయచోటి బ్రాంచ్ నందు ఉద్యోగ తన బాధ్యతలు నిర్వహిస్తున్నది. ఈ సందర్భంగా షేక్ కౌసర్ ను కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు అభినందించడం జరిగినది. ఈ అభినందన సభలో ప్రిన్సిపల్ గారు విద్యార్థుల అభినందిస్తూ ముందు ముందు ఇంకా ఉన్నత స్థాయిని చేరుకోవాలని దించడం జరిగినది.ఈ అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి, డాక్టర్ గురు మోహన్ రెడ్డి, నాగవేణి, రవి శేఖర్ రెడ్డి, హరిత, జెకెసి మెంటర్ ప్రసాదులు పాల్గొన్నారు.

# హ్యాపీ కిడ్స్ పాఠశాలల బ్రాంచ్ ల పేరుతో గుర్తింపు లేకుండా విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న కరస్పాండెంట్

## అనిల్ కుమార్ రెడ్డి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి గుర్తింపు రద్దు చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి కార్యాలయం ఎదుట ఆందోళన

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కడప నగరం, మాధవరంలో హ్యాపీ కిడ్స్ పాఠశాలల యాజమాన్యం అనిల్ కుమార్ రెడ్డి కేవలం రెండు పాఠశాలలు తీసుకొని మరో ఏడు పాఠశాలలో అనధికారికంగా పాఠశాల విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఇళ్లల్లో పాఠశాలలు బ్రాంచ్ లు నెలకొల్పి నిర్వహిస్తున్నారని ఈ వ్యవహారం పై పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ దృష్టికి తీసుకువెళ్లిన యాజమాన్యానికి అమ్ముడుపోయారని వారి వైఖరికి నిరసనగా సోమవారం విద్యార్థి యువజన ప్రజా సంఘం నాయకులు ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి కార్యాలయం ఎదుట అందులో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కడప నగరం మాధవరంలో హ్యాపీ కిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి కేవలం రెండు పాఠశాలలో నెలకొల్పి మరో 7 పాఠశాలలు అనుమతి లేకుండా నిర్వహిస్తూ మాది పులివెందల అని వైసీపీ పార్టీ మరియు అధికార పార్టీ నాయకులు అందరూ నాకు తెలుసా అని చెప్తున్నారన్నారు.ఇటీవల ఒంటిమిట్ట ఉప ఎన్నికల్లో కూడా వైకాపా చెందిన నాయకులు మాధవరంలోని తమ పాఠశాలల నుండే డబ్బులు ఇతర వ్యవహారాలన్నీ నడిపించారని అదే విధంగా అధికార పార్టీ నాయకుల్లో కూడా మా బంధు ఘనం ఉందని ప్రతి నెల డిప్యూటీ డిఈవో రాజగోపాల్ రెడ్డి, పాఠశాల విద్యాశాఖ ఏడి విజయ్ కుమార్, పాఠశాల విద్యాశాఖ సూపర్డెంట్ బాలునాయక్ తో పాటు పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి శామ్యూల్ కు ,ఈ విద్యా సంవత్సరం ప్రతి రోజు 10 వెల రూపాయలు గుర్తింపు లేకుండా




కొనసాగున్నందుకు డైరెక్ట్ గా వారికి ఇస్తున్నట్లు ఆరోపించారు .ఇలా విద్యార్థులు తల్లిదండ్రులను పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు మోసం చేస్తూ మరో 7 పాఠశాలలో అనుమతి లేకపోయినా గాని కడపలో మాధవరంలో నిర్వహిస్తుండడం సిగ్గుచేటు అన్నారు. క్వాలిఫైడ్ టీచర్లు లేకపోయినా సీబీఎస్ఈ అనుమతి లేకపోయినా కూడా నిర్వహిస్తున్నారు అన్నారు. ఈ వ్యవహారం పై స్వయాన ఆర్జెడికి ఫిర్యాదు చేసిన ఎటువంటి విచారణ కాని చర్యలు గాని తీసుకోకుండా ప్రతి నెల మామూళ్లకే తల ఒగ్గుతున్నారన్నారు.అదేవిధంగా హ్యాపీ కిడ్స్ పాఠశాలలో చదివే పలువురు విద్యార్థులు ఎయిడెడ్ పాఠశాలలో కూడా అడ్మిషన్లు పెట్టారన్నారు.కావున ఇప్పటికైనా పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ స్పందించి గుర్తింపు లేకుండా కొనసాగుతున్న హ్యాపీ కిడ్స్ పాఠశాలల బ్రాంచ్ లు రద్దు చేయకపోతే ఆందోళనలో తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి ఏడి విజయ్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు.

## ఎస్ కే ఆర్ ఎస్ కే ఆర్ గవర్నమెంట్ మహిళ డిగ్రీ కళాశాలలో పుట్టగొడుగుల పెంపకం

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎస్ కే ఆర్ ఎస్ కే ఆర్ గవర్నమెంట్ మహిళ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ బాటని ఆధ్వర్యంలో పుట్టగొడుగుల పెంపకం ను సర్టిఫికేట్ కోర్సు విద్యార్థినులకు ప్రతి సంవత్సరం నేర్పిస్తూ ఉండటం తెలిసిన విషయమే. ఈ సంవత్సరం విద్యార్థులకు ఆయస్టర్ పుట్టగొడుగుల పెంపకంతో పాటు పాల పుట్టగొడుగుల పెంపకం కూడా నేర్పించటం జరుగుతూ ఉంది. ఈ కార్యక్రమం సెప్టెంబర్ లో ప్రారంభమైనది. అందులో భాగంగా విద్యార్థిని వరిగడ్డిని సేకరించటం, వాటిని చిన్నచిన్న ముక్కలుగా కట్ చేయటం, దానిని స్టెరిలైజేషన్ చేసి స్పాన్ ఉపయోగించి బెడ్ తయారు చేయడం పూర్తి అయినది. బెడ్ పైన శిలీంద్రము యొక్క పెరుగుదల బాగా జరిగిన తర్వాత (15-20 రోజుల తర్వాత) మట్టిని ఉపయోగించి కేసింగ్ చేసే ప్రక్రియను ఈరోజు పూర్తి చేశారు. అనంతరం 15 రోజులలో పుట్టగొడుగులు మొదటి కోతకు రావడం జరుగుతుందని డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం వివరించారు. ఈ కార్యక్రమం లో ఐక్యూఏసి కోఆర్డినేటర్ కృష్ణవేణి చాలా శ్రద్ధ వహించి తను కూడా విద్యార్థులతో పాటు పుట్టగొడుగుల పెంపకంలో పెంపకంలో హ్యాండ్ ఆన్ ఎక్స్పిరియన్స్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేమల సలీం భాషా గారు మాట్లాడుతూ మా కళాశాలలో




చదువుతున్న విద్యార్థులకు ఇది ఒక చక్కటి అవకాశం అని చదువు అనంతరం వీరు సొంతంగా పుట్టగొడుగుల పెంపకాన్ని ప్రారంభించడానికి కావలసిన సామర్థ్యాలను వీరు నేర్చుకుంటున్నారని నేర్చుకున్న తర్వాత పూర్వ విద్యార్థుల లో ఒకరు పుట్టగొడుగుల పెంపకాన్ని ప్రారంభించారని తెలియజేశారు.

## వేంపల్లి సమీపంలో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జాదారుల బారి నుండి కాపాడండి

### గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ గ్రామపంచాయతీ అయిన వేంపల్లి పట్టణానికి కూత వేటు దూరంలో కూడా లేని కోట్ల విలువజేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు వేంపల్లికి చెందిన ఒక వ్యక్తి ప్రయత్నిస్తున్నాడని అడ్డుకోవడానికి ప్రయత్నించిన గ్రామస్తులపై అధికారులపై తనకు అధికార పార్టీ నేతలు అండదండలు ఉన్నాయని బెదిరింపులకు దిగుతున్నాడని వారు ఆరోపించారు. గత ప్రభుత్వంలోనే వేంపల్లి పట్టణానికి ఐదు కిలోమీటర్ల పరిధిలో ఎవరికి సాగు భూమి కేటాయింపులు పూర్తిగా ప్రభుత్వం నిషేధించిందని వారు గుర్తు చేశారు. భవిష్యత్తులో వేంపల్లి మున్సిపాలిటీగా మార్పు చేసినట్లయితే ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వ స్థలాలు రిజర్వు చేయబడతాయని వారన్నారు. పైగా సదరు పాములూరు గ్రామ ప్రజలకు జీవాలు మేయడానికి అవసరమైన గ్రామస్తులు ముట్టుకుంటున్న పట్టించుకోకుండా ఆక్రమించుకోవడం అధికారులు చోద్యం చూస్తున్నారని వారు విమర్శించారు. పేదవాడు జాను జాగా, ఒక ఎకరా భూమి సాగు చేసుకుంటే ఆగమేఘాలమీద కేసులు పెట్టే రెవిన్యూ పోలీస్ యంత్రాంగం కోట్ల విలువ చేసే భూమి కబ్జాకు గురవుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవాలని వారు ప్రశ్నించారు. ఆక్రమణ మొదలుకొని నేడు పంట సాగు చేసే వరకు రెవెన్యూ అధికారులకు ప్రతి సందర్భంలోనూ ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. గ్రామదర్శిని నందు గ్రామస్థులు



వేంపల్లి తహసీల్దారు కు పిర్యాదు చేశారు. అయిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం తో ఏకంగా పంట సాగుచేశారు దీంతో ఆయన రెచ్చిపోయి దళిత విఆర్ఓ ను బెదిరిస్తూ కబ్జా కు సహకరించాలని హుకుం జారీ చేస్తున్నారు. స్థానిక తహసిల్దార్ కు పులివెందుల ఆర్డీవోకు సిపిఐ గా తాము ఫిర్యాదు చేసిన ఫలితం కనిపించలేదు.. తాను అధికార పార్టీ నేతను అని చెప్పుకుంటూ అధికారులను బెదిరిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది.. తక్షణమే పాములూరు రెవిన్యూ పొలంలోని 513 సర్వే నెంబర్లు ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కాపాడి ప్రభుత్వ స్థలమని సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం లేనియెడల అర్హులైన పేదలకు

## పార్టీ అభివృద్ధికి మరింత కృషి

**తెలుగు యువత ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలుగు యువత ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి అన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు వేంపల్లె మండల తెలుగు యువత ఉపాధ్యక్షునిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పనిచేస్తున్న తనకు ఈ పదవి బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ కోసం కష్టపడి పని చేస్తానని, పదవికి వన్నె తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి, టిడిపి పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వర్షపు నీటి సమస్యను పరిశీలించిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** నగరంలోని అప్సరా సర్కిల్ పరిసర ప్రాంతాల్లో తేలికపాటి వర్షం సమస్యలు ఏర్పడుతున్నాయని పలుమార్లు ఫిర్యాదులు అందడంతో టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి సోమవారం ఆ సమస్యల ప్రాంతాలను పరిశీలించారు. డ్రైనేజ్ షీల్డ్ క్లీనింగ్, కూడలిలో నిలిచిపోయిన నీటి సమస్యపై సంబంధిత అధికారులతో చర్చించి, అత్యంత త్వరగా సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని సమస్యల తో ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలకు ఆయురా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి, జనసేన నాయకులు, మాజీ కార్పొరేటర్ చినబాబు, ఎనిమిదవ డివిజన్ కార్పొరేటర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరవధిక సమ్మెకు సై

**కార్మికుల ఉద్యోగులతో కలిసి కరపత్రాలు విడుదల**

**విద్యుత్ స్ట్రగుల్ కమిటీ పిలుపు**

**స్ట్రగుల్ కమిటీ జనరల్ సెక్రెటరీ సుబ్బిరెడ్డి**



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్లను పరిష్కరించకుంటే ఈనెల 15వ తేదీన నెరవేదిక సమ్మెకు సిద్ధం కావాలని స్ట్రగుల్ కమిటీ జనరల్ సెక్రెటరీ సుబ్బిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని డాక్టర్ ఎంవిఆర్ ఆర్టీపీపీ మెయిన్ గేటు వద్ద కార్మికుల ఉద్యోగులతో కలిసి సమ్మెకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఏ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంట్రాక్టు కార్మికుల సమస్యలను అనేకమార్లు విద్యుత్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన స్పందన లేదన్నారు. కార్మికుల సమస్యల మీద విద్యుత్ మంత్రిని కలిసి విన్నవించిన ఫలితం శూన్యం అని అన్నారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని ఎన్నికల సమయాల్లో వాగ్దానాలు ఇవ్వడమే తప్ప అధికారంలోకి వచ్చాక వారి డిమాండ్స్‌ను పట్టించుకోవడమే లేదని మండి పడ్డారు. వేతన సవరణ 2022 ఏప్రిల్ నుండి వర్తింపచేసే పర్మినెంట్ ఉద్యో గులకు విడతల వారీగా పిఆర్సి అరియర్స్ బకాయిలు చెల్లించారని. తక్కువ వేతనాలు పొందుతున్న కాంట్రాక్టు కార్మికులకు అరియర్స్ ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. అరియర్స్ ఇవ్వకపోవడంతో ఒక్కో కార్మికుడు సుమారు ఒక లక్ష రూపాయలు నష్టపోతున్నారని కాంట్రాక్టు కార్మికులకు కూడా అరియర్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ స్ట్రగుల్ కమిటీ నాయకులు, విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# ధన దాహంతో నకిలీ మద్యం విక్రయాలు

**పేద ప్రజల ప్రాణాలు గాలికి వదిలేసిన ప్రభుత్వం..**

**నకిలీ మద్యం తయారీ పై సీబిఐ విచారణ చేపట్టాలి**

**నకిలీ మద్యం అరికట్టాలంటూ వైసీపీ శ్రేణులు భారీ ర్యాలీ**

**ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా**





**బద్వేల్ మేజర్‌న్యూస్ :** ధన దాహంతో కూటమి ప్రభుత్వం నారావారి బ్రాండ్ పేరుతో నకిలీ మద్యం తయారుచేసి విక్రయాలు చేపట్టడం పట్ల పేద ప్రజల ప్రాణాలు గాల్లోకి వదిలేసిన ప్రభుత్వంమని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా చేశారు. వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం నకిలీ మద్యం తయారీదారులపై చర్యలు తీసుకోవాలంటూ వైసీపీ శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించారు. మొదట మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూతమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలోని ప్రజలు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో పాటు వారి పార్టీకి చెందిన కార్యకర్త మద్యం నకిలీ మద్యం తయారు చేస్తూ పట్టు పడడం తోఅధికార పార్టీ నాయకులకు డబ్బు దాహంతో పేద ప్రజల ప్రాణాలు పణంగా పెట్టి నకిలీ మద్యం తయారు చేయడం దారుణమన్నారు. నకిలీ మద్యం తయారీదారులపై సీబీఐ విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.

# కూటమి ప్రభుత్వంలో నకిలీ మద్యం పరిశ్రమలు

**పేద ప్రజల మరణానికి కారణం అవుతున్నా నకిలీ మద్యం ఆపాలి**

**వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో నకిలీ మద్యం పరిశ్రమలు ఏర్పాటై అక్కడ తషారయ్యే మద్యం త్రాగిన పేద ప్రజల మరణానికి కారణం అవుతున్నాయని, కావున వెంటనే నకిలీ మద్యం ఆపాలని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కూటమి ప్రభుత్వంలోని పెద్దల కనుసన్నల్లో, పేద ప్రజల అకాల మరణానికి కారణమవుతున్న నకిలీ మద్యం తయారీ పై పట్టణంలో రాచమల్లు ఆధ్వర్యంలో వై.యస్.ఆర్.సి.పి తరపున మహిళలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జమ్మలమడుగు రోడ్డులోని ఎక్సైజ్ కార్యాలయానికి చేరుకొని స్థానిక మాజీ ఎమ్మెల్యే రాచమల్లు తరపున ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం కల్తీ మద్యం తాండవం చేస్తోందని, ఎన్ బ్రాండ్ పేరుతో తయారయ్యే ఈ మద్యం త్రాగితే అనారోగ్యం లేదా మరణం సంభవిస్తుందని వివరించారు. పేద, మద్య తరగతి వారు త్రాగే తక్కువ ధర మద్యమే అధిక శాతం మొలకల చెరువులో నకిలీ తయారైందని తెలిపారు. కూటమి ప్రభుత్వం కేవలం ప్రజల నుండి ఆదాయాన్ని ఆశిస్తుందే తప్పా ప్రజల ప్రాణాలను గురించి ఆలోచించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యమైన మద్యం అందించి, సంక్షేమ పథకాలను అందిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి అందుకు భిన్నంగా వ్యవహరించడం దారుణమని దుయ్యబట్టారు. ప్రజలు ప్రస్తుతం సంక్షేమ పథకాల గురించి కాకుండా కేవలం నకిలీ మద్యం అందించి తమ భర్తల, కుమారుల ప్రాణాలు బలిగొనరాదని కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. నకిలీ మద్యం కేసులో జయచంద్రారెడ్డిని, స్పిరిట్ సప్లై చేసిన బాలాజీ ని అరెస్టు చేయాలని, ఏపిలో బెల్ట్ షాపులు, పర్మిట్ రూం లు రద్దు చేయాలని, నకిలీ మద్యం ద్వారా మరణించిన వారికి ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నకిలీ మద్యం రాష్ట్ర వ్యాప్తంగా ఏయే బ్రాందీ షాపులకు సరఫరా అయిందో, దాని నుండి వచ్చిన డబ్బు ఎక్కడెక్కడికి వెళ్లిందనే విషయంలో సిబిఐ తో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు మరియు వై.యస్.ఆర్.సి.పి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ లక్ష్యం

**పెండ్లిమర్రి, వైవియు, మేజర్‌న్యూస్ :** నూతన వీ.సీ.గా వైవీయూ ను ప్రగతి దిశగా తీసుకు వెళ్లడంతో తొలి సేవకుడిగా ఉంటానని విశ్వవిద్యాలయంలో ప్రతి నిముషం జ్ఞాన సముపార్జనకు సద్వినియోగం అవ్వాలని కోరారు. దేశంలో ఉన్న 12 వందల విశ్వవిద్యాలయాల నేషనల్ ర్యాంకింగు ఫ్రేమ్ వర్కు (ఎన్ఐ.ఆర్ఎఫ్)లో మొదటి వంద లోపు ర్యాంకులో మన విశ్వవిద్యాలయం నిలవాలి. న్యాక్ ఏ ప్లస్ ప్లస్ గ్రేడు సొంతం చేసుకోవాలి ఆదిశగా మనమంతా శ్రమిద్దామని యోగి వేమన విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయ ఉపకులపతిగా సోమవార ఆయన వై.వీ.యూ పరిపాలన భవనంలోని తన ఛాంబర్‌లో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా వై.వీ.యూ. రిజిస్ట్రార్ ఆచార్య పద్మ, ప్రధాన ఆచార్యులు టి.శ్రీనివాస్, ఆచార్యులు, సహ, సహాయ ఆచార్యులు, అకడమిక్ కన్సల్టెంట్లు, బోధనేతర సిబ్బంది, స్కాలర్లు, విద్యార్థులు నూతన ఉపకులపతి కి పుష్ప గుచ్చాలు, దుశ్శాలువాతో స్వాగతం పలికారు. సాయంత్రం బోధనా, బోధనేతర సిబ్బందితో అయ న క్యాంపస్ లోని అన్నమాచార్య సెనెట్ హాల్లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నత విద్యలో సమూల మార్పులను ఆకాంక్షిస్తుందని ఆ ప్రయత్నంలోనే బెస్ట్ ప్రాక్టీసెస్ అమలు చేసి విశ్వవిద్యాలయాన్ని ప్రగతి పథంలో తీసుకువెళ్లాలని తనను కోరారని ఆదిశగా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. నా దృష్టిలో విశ్వవిద్యాలయ ఉప కులపతికి ఉన్న విశేష అధికారాలను ఎంజాయ్ చేయడం కాదని విశ్వవిద్యాలయ ప్రగతి దిశగా తీసుకువెళ్లడంలో తొలి సేవకుడిగా ఉంటానని మీరంతా నా తోపాటు నడవాలని విజ్ఞప్తి చేశారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఇక్కడ పనిచేసే ప్రతి ఒక్కరూ లక్ష్యాలను నిర్దేశించుకొని పనిచేయాలన్నారు రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాల్లో 95 మంది రెగ్యులర్ ఫ్యాకల్టీ ఉన్న విశ్వవిద్యాలయం, అత్యధిక పరిశోధన పత్రాలు, ఎక్కువ ఫోకస్ ఉన్న అధ్యాపకులు ఇక్కడ ఉన్నారని మీరంతా శ్రమిస్తే ప్రగతికి బ్రేకులు వు డవన్నారు. అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ (ఓబీఈ) విధానంలో ప్ర ఖ్యాత విశ్వవిద్యాలయాలు, పరిశోధకుల తో ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. బోధన, బోధనేతర సిబ్బంది విశ్వవిద్యాలయాన్ని మాతృమూర్తిలా భావించాలన్నారు. ప్రతి ఒక్కరూ విశ్వవిద్యాలయం నాది అనే భావనతో పనిచేయాలని కోరారు. విశ్వవిద్యాలయ పీజీ కోర్సుల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెరగాలని ఆదిశగా ప్రయత్నాలు పెరగాలని, కళాశాలలను సందర్శించాలని, సహజ, సమాజిక మాధ్యమాలను వినియోగించాలని సూచించారు. పరిశోధనలు పెరగాలని, క్యాంపస్ డ్రైవ్ ల ద్వారా ఉపాధి అవకాశాలు పెంచుకునే ప్రయత్నం చేద్దామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం యూజీసీ నెట్ పేపర్ –1 కోసం శిక్షణ ఇస్తామన్నారు. స్కాలర్లు విశ్వవిద్యాలయానికి బలమన్నారు. ప్రతి స్కాలర్ కచ్చితంగా ప్రామాణిక పరిశోధన పత్రాలు రాయాలి. అలా రాసేలా వారికి పదిరోజులు వర్క్ షాప్ నిర్వహించి శిక్షణ ఇస్తామన్నారు. ప్రఖ్యా త స్కోపస్ జర్నల్స్ పరిశోధన పత్రాలు పబ్లిష్ అయ్యేలా చూడాలన్నారు. అలానే పరిశోధక విద్యార్థులు పీహెచ్‌ఎలు ని ర్ణీత కాలంలో పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఆలుమ్ని నిర్వహణను బలోపేతం చేస్తామన్నారు. విశ్వవిద్యాలయాని కి నిధుల పరంగా బలోపేతం చేసేందుకు సీఎస్ఆర్ పండ్స్ తెచ్చేందుకు త్రిమెన్ కమిటీని నియమించనున్నామన్నారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని, సమయం వృథా చేసే విధానానికి స్వస్థి పలకాలన్నారు. అందరి అవసరా లు తీర్చడానికి అంతర్గత వనరులు పెంచడానికి ప్రయత్నిస్తామని అలానే సమాజంలో నాకు గుర్తింపు ఇచ్చిన విశ్వ విద్యాలయానికి నేను ఎంత చేసినా తక్కువే అనే భావనతో సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. విశ్వవిద్యాలయ కులసచి వులు ఆచార్య పద్మ మాట్లాడుతూ అత్యున్నత పరిశోధకులు, అకడమీషియన్, పరిపాలకులైన వీసీ వైవీయూకు రావడం వల్ల విశ్వవిద్యాలయ ప్రగతి దిశగా వెళుతుందన్నారు. వీసీ ప్రొఫైల్ను ఎంబీఏ విభాగాధిపతి డా. పి.సరిత చదివి వినిపిం చారు. ఈ సమావేశంలో ప్రధానాచార్యులు టి.శ్రీనివాస్, పాలకమండలి సభ్యులు ఆచార్య చంద్రమతి శంకర్. ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, డా. మాదక్క, ముఖీనా బేగం, అధ్యాపకులు. బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లాడుపల్లి శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానము హుండీ లెక్కింపు

**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు మండలం అల్లాడుపల్లి శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం ఉండి లెక్కింపు కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ పెరుగు వీర నారాయణ ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ అధికారి శంకర్ బాలాజీ సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పర్మినెంట్ హుండీ లు లెక్కింపు కార్యక్రమం 06.03.2025 వ తేది నుండి 13.10.2025 వరకు వరకు అనగా 7 నెలల 7 రోజులకు గాను లెక్కించడం జరిగింది. ఈ ఉండి లెక్కింపులో ఆధాయపరంగా రూ.11,48,720/–లు డబ్బు పరం గాను, 118 గ్రాములు బంగారు రూపంలోనూ, 1కేజీల 800 గ్రాములు వెండి రూపంలోనూ వచ్చినది. వీరభద్రస్వామి వారి హుండి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మైదుకూరు బ్రాంచ్ నందు జమ చేయడమైనదని ఈ.వో శంకర్ బాలాజీ తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ప్రొద్దుటూరు డివిజినల్ ఇన్స్పెక్టర్, దేవదాయశాఖ అధికారి



పర్యవేక్షణలో జరిగినది. ఈ లెక్కింపు కార్యక్రమం ఆలయ కార్యనిర్వాహనాధికారి మరియు ఆలయ చైర్మన్ పెరుగు వీర నారాయణ యాదవ్, మరియు కమిటి సభ్యులు, బ్యాంకు సిబ్బంది, సేవకులు,పోలీస్ సిబ్బంది ఆలయ సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

## వర్షం వస్తే చాలు ఇళ్లల్లోకి మురికి నీరు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని ఏడో వార్డు పూల బజారు వీధి లో కొద్దిపాటి వర్షం కురిసిన చాలు మురికి నీరు ఇండ్లలోకి చేరుతుంది. సోమవారం మధ్యాహ్నం కురిసిన కొద్దిపాటి వర్షానికి దాదాపు 20 ఇళ్లలోకి మురికి నీరు చేరి దుర్వాసన వస్తుంది. పై భాగాన పడిన వర్షపు నీరంతా క్రింది భాగంలో ఉన్న ఈ ఇళ్లలోకి నీరు చేరుతుంది. మురికి నీరు చేరడంతో అక్కడి ప్రజలు రోగాల బారిన పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షపు నీరు గాని, డ్రైనేజీ నీరు గాని వెళ్లాలంటే కాలువలో చాలా రోజుల మట్టి అడ్డుపడినట్లు ఆ వీధి వాసులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువ పూడికతీత తీసేసి సమస్యను పరిష్కరించ వలసిందిగా ఆ వీధి వాసులు కోరుచున్నారు.

## ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డిని కలిసిన వైఎస్ఆర్సిపి నాయకులు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి "సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నెంబర్ " (సి ఈ సి)గా నియమితులైన సందర్భంగా పోరుమామిళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ని పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సిఎం భాషా, రంగసముద్రం, టేకురు పేట పంచాయతీ సర్పంచులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి రమణారెడ్డి, ఎంపీటీసీ ఇసాక్, చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి, రవి చంద్రరెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంట్ల రైల్వే ఎస్సైగా భాస్కర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** స్థానిక రైల్వే పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఎం.భాస్కర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి బదిలీ పై కడప రైల్వే పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై భాస్కర్ రెడ్డి మాట్లాడుతు చోరీలకు తావు లేకుండా ప్రత్యేక నిఘ ఏర్పాటు చేస్తామన్నారు.



# కూటమిలో తప్పు చేసిన వారు వైసిపి కోవర్టులా

### కల్తీ మద్యంతో కూటమి పరువు ప్రతిష్టలకే డ్యామేజ్

### వైసిపి రాష్ట్ర నాయకులు సత్య సాయినాథ్ శర్మ, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి

**కడప మేజర్‌న్యూస్ :** కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటాడడమే కాకుండా కూటమి ప్రభుత్వంలో తప్పు చేసిన వారు వైసిపి కోవర్ట్ లుగా కూటమి అగ్ర నాయకులు పేర్కొనడం వారి సిగ్గులేని తనానికి నిదర్శనమని వైసిపి రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ , వైసిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి అన్నారు, కమలాపురంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసీపీ నాయకులతో కలిసి వారు మాట్లాడాతూ రాష్ట్రంలో కల్తీ మద్యంతో రాష్ట్ర ప్రభుత్వ పరువును కూటమి ప్రభుత్వం దిగదార్చిందన్నారు, తెలుగుదేశం పార్టీ నాయకులు కల్తీ మద్యం రాష్ట్రవ్యాప్తంగా ఏరులై పారిస్తున్న ప్రభుత్వ యంత్రాంగం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడం 40 సంవత్సరాల చంద్రబాబు రాజకీయ అనుభవం చివరకు చీప్ లిక్కర్ అమ్ముకోవడానికి ఉపయోగపడుతోందని వారు ఎద్దేవా చేసారు. జిల్లాకు చెందిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి చీప్ లిక్కర్ విషయంలో తాను కాణిపాకం వెళ్లి ప్రమాణం చేస్తా అనడం ఆయన అవినీతికి అద్దం పడుతుందన్నారు . చీప్ లిక్కర్ వ్యవహారంపై సిబిఐ విచారణకు ఆదేశించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తోందని వారు ప్రశ్నించారు.ముఖ్యమంత్రి కల్తీ మద్యం వ్యవహార పై సిట్ ఏర్పాటు చేస్తానని ప్రకటించడం గమనిస్తుంటే కేవలం వైసీపీ నాయకులను ఇందులో ఇరికించడానికి ఆయన పన్నుతున్న కుట్రగా వారు పేర్కొన్నారు .రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో అక్రమ మద్యం అని వైసిపి నాయకులపై అక్రమ కేసులు పెడుతున్న ప్రభుత్వానికి చీప్ లిక్కర్ వ్యవహారం చెంపదెబ్బ గా మారిందన్నారు .రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి




జగన్మోహన్ రెడ్డి భగవంతుడిని నమ్ముతాడని తప్పు చేసిన వారికి శిక్ష పడుతుందని ఆయన భావిస్తారనడానికి నిదర్శనం రాష్ట్రంలో అక్రమ మద్యం పేరుతో వైసిపి నాయకుల పై నిందలు వేసిన కూటమి ప్రభుత్వానికి చీప్ లిక్కర్ వ్యవహారమే భగవంతుడు ఇచ్చిన ప్రతీకార చర్యగా వారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో వైసీపీ నాయకులు రాజారెడ్డి కల్లూరు జనార్ధన రెడ్డి ఎంపీటీసీ నాగరాజా చారి మాజీ సర్పంచ్ లు దానం రమణ శ్రీనివాసుల రెడ్డి పెద్దచెప్పలి శేఖర్ కొండాయపల్లె రాయప్ప మాజీ ఎంపీటీసీ సుబ్బారెడ్డి జగన్నాథ రెడ్డి మర్రి సుబ్బన్న చంటి చంద్రపాల్ నల్లింగాయపల్లె కొండారెడ్డి తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పాత కడప దళితుల సొంత భూమి కోసం ఏళ్ల నుంచి పోరాటం

### పాత కడప దళితులకు న్యాయం చేయండి

### ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి.



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** సోమవారం కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో దళితుల భూమి సమస్యను జేసీ గారికి మరో మారు వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పాత కడప దళితులకు 25వ సంవత్సరములో అప్పటి కాంగ్రెస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఏడు మందికి మనిషికి ఎకరా 55 సెంట్లు చొప్పున వ్యవసాయ భూమిని ఇచ్చారని దానికి సంబంధించిన, పట్టా, పాసు పుస్తకం, అడంగల్ రాజముద్రలతో వేసి ఇచ్చారని, నాటినుండి నేటి వరకు ఆ భూమి వారి పేరుతోనే ఉన్నదని ప్రస్తుతం ప్రస్తుత రోజుల్లో కూడా ఆ భూమిపై రైతు భరోసా కూడా వారికి చెందినదని ఇన్ని ఉన్న భూములు లేకి దళితులు వెళ్లే పరిస్థితి లేదని దీనిపై గ్రామ సచివాలయం మొదలుకొని, రాష్ట్ర ఇన్చార్జి వరకు అన్ని మెట్లను ఎక్కి దళితులకు జరిగిన అన్యాయాన్ని వివరించామని అయినా నేటికీ దళితులకు న్యాయం జరగలేదని ఆయన తెలిపారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన ర్యాలీ

### జీఎస్టీ తో సామాన్య ప్రజలకు మేలు - పాలకొండు రాజశేఖర్ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్ :** అట్లూరు మండలం కుంభగిరి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ వెంకటాపురం కాలనీలో సోమవారం బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆదేశాల మేరకు అట్లూరు టిడిపి మండల యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 'సూపర్ జిఎస్టి సూపర్ - సేవింగ్స్'కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు ఇంటింటికి తిరుగుతూ కాలనీలోని కిరాణా షాపుల దగ్గర ప్రజలకు జీఎస్టీ స్లాబులు తగ్గించడం వల్ల జరిగిన మేలు గురించి ఆయన వివరించారు నిత్యం ఇంటికి ఉపయోగించే వస్తువుల మొదలుకొని రైతులు వినియోగించే సాగు పరికరాలు ట్రాక్టర్ వరకు అన్ని వస్తువులు తగ్గాయని ప్రజలు వస్తువులు కొనేటప్పుడు ధరలు చూడాలని ఎక్కడైనా పాత ధరలు ఉంటే వ్యాపారులను ప్రశ్నించాలన్నారు జీఎస్టీ వలన వైద్య పరికరాలు, మందులపై జీఎస్టీ రేట్లు బాగా తగ్గాయని ప్రాణాంతకర వ్యాధుల మందులపై కూడా రేట్లు తగ్గాయని దీంతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఎక్కువ మేలు జరిగిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ కూడా పేదవాని పక్షానే నిలబడుతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం అహర్నిశలు రాష్ట్ర ప్రజల కోసం వారి సంక్షేమమే ధ్యేయంగా పరిపాలనను కొనసాగిస్తున్నారని పాలకొండు రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివశంకర్, ఎంపీటీసీ సభ్యుడు చిన్న గంగయ్య, కృష్ణారెడ్డి, పరశురాముడు, కోటపాటి పెంచలయ్య వెంకటసుబ్బయ్య, బాబు, నరసింహులు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## డియస్సీ 2025 నూతన ఉపాధ్యాయులు చేరిక

**చాపాడు మేజర్ న్యూస్ :** చాపాడు మండలపరిధిలో డియస్సీ 2025లో సెలెక్ట్ అయినా నూతన ఉపాధ్యాయులు సోమవారం ఆయా పాఠశాలల్లో జాయిన్ ఐనట్లు మండల విద్యా అధికారి శివశంకర్ తెలిపారు.చాపాడు మండలానికి 7గురు కొత్త ఉపాధ్యాయులు జాయిన్ అయ్యారన్నారు. ఎం ఈ ఓ 1,ఎం ఈ ఓ 2 మరియు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చేర్చుకొని అభినందించడం జరిగింది. చక్కగా పనిచేసి, విద్యాభివృద్ధికి, విద్యార్థుల సర్వతో ముఖభివృద్ధికి తోడ్పడాలని సూచించడం జరిగింది.

## పులివెందులలో సంతకాల సేకరణ



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి ఆదేశాల మెరకు నగర అధ్యక్షులు భోనాల ఖాదర్ వల్లి నేతృత్వంలో ఓటర్ల జాబితాలోని అవకతవకలను నిరసిస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రచారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు పులివెందుల కాంగ్రెస్ పార్టీ నగర అద్యక్షులు బోనాల ఖాదర్‌వల్లి వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న ఎన్డీఏ కూటమిపై విమర్శలు చేస్తూ, ప్రజల ఓట్లను దోచి మూడోసారి అధికారంలోకి వచ్చినట్టు కాంగ్రెస్ పార్టీ ఆవేదన వ్యక్తం చేసింది. ఓటర్ల జాబితాల్లో లేని ఓట్లను ఉన్నట్లుగా చూపించడం, నిజమైన ఓట్లను తొలగించడం వల్ల ప్రజాస్వామ్యం అవమానించబడిందని, నిజమైన ఓటర్లు తమ హక్కులను వినియోగించలేకపోతున్నారని బోనాల ఖాదర్ వల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమేష్,మహిళా నాయకులు విజయ,నాయకులు చంద్రబాబు,ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## తులకు సరైన గిట్టుబాటు ధర కల్పించడానికి ఈ-నామ్ విధానం

### రైతును రాజు చేయడం కూటమి లక్ష్యం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రైతులను రాజులుగా చూడాలన్నదే పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి లక్ష్యమని ఈ-నామ్ విధానం అమలు పరుస్తున్న పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్‌కు టిడిపి ఎస్సీ సెల్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కడప జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి అంబకపల్లి మునెయ్య పులివెందుల ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలుడు టిడిపి ఎస్సీ సెల్ తొండూరు మండల అధ్యక్షులు మిద్దె.మురళి రైతుల గురించి మాట్లాడుతూ రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించడానికి ప్రభుత్వం ఈ-నామ్ విధానం తీసుకొచ్చింది, ఈ- నామ్ ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలు దేశవ్యాప్తంగా ఉన్న కొనుగోలుదారులతో నేరుగా అనుసంధానం కావచ్చు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులకు మంచి ధర లభించేలా చేస్తుంది రైతుల తమ చీనీకాయలను తమ తోటలోనే గ్రేడింగ్ చేసుకొని మార్కెట్ యార్డుకు తీసుకుని వస్తే మంచి ధర లభిస్తుందని కొనుగోలు చేసిన వెంటనే నేరుగా రైతుల ఖాతాలోకి డబ్బు జమ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్. రామాంజనేయులు, సిద్దయ్య, నరసింహులు, ఈశ్వరయ్యలు పాల్గొన్నారు.

## తాడిగొట్ల గ్రామంలో జీవఎరువులపై అవగాహన



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా, సి.కె.దిన్నె మండలంలోని తాడిగొట్ల గ్రామంలో రైతులలో జీవ ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జీవ ఎరువుల ప్రాముఖ్యత, వాటి వినియోగం ద్వారా నేల సారాన్ని పెంపొందించడం, రసాయన ఎరువులపై ఆధారాన్ని తగ్గించడం, పర్యావరణ హిత వ్యవసాయం సాధ్యమవుతుందనే అంశాలపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ పద్ధతులు అమలుచేయబడినాయి. ఈ పి.ఆర్.ఏ.కార్యక్రమాలను ఎస్.వి. వ్యవసాయ కళాశాల, తిరుపతి మరియు ఎస్.ఎం.జి.ఆర్. వ్యవసాయ కళాశాల, ఉదయగిరి విద్యార్థులు నిర్వహించారు. వారు గ్రామంలోని రైతులతో ప్రత్యక్షంగా సంభాషించి, వారి వనరులు, వ్యవసాయ పరిస్థితులు, ప్రధాన సమస్యలు, అవసరాలను గుర్తించి విశ్లేషించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం లభించడంతో పాటు, రైతులకు స్థిరమైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించబడింది. రైతులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, నిర్వహించిన చర్చా కార్యక్రమాలకు మంచి స్పందన చూపారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని డి.ఏ.టి.టి.సి. ఊటుకూరు, కడప ఆధ్వర్యంలో డా. ఎన్. కృష్ణప్రియ , సమన్వయకర్త మార్గదర్శకత్వంలో విజయవంతంగా నిర్వహించారు.

## వేలాది ఎకరాలు ఆక్రమించుకున్న భూ కబ్జాదారులు రాజకీయ నాయకులు

**వారం రోజుల్లో భూమి అప్పగించకపోతే ఆందోళనలు**

**రెవిన్యూ అధికారులు ఖచ్చితమైన హామీ ఇవ్వకపోతే**

**ఈనెల 20వ తారీకు తహసిల్దార్ కార్యాలయం ముట్టడి**

**వందలాది మందితో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దీక్షలు**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు**

**కాశీనాయన, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నాయన పల్లె 217.129 సర్వే నెంబర్లలో అదేవిధంగా పొలంలో వందలాది ఎకరాలు చేతుల్లో ఉందని దానిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకొని పేదలకు పంపిణీ చేయాలని ఈ విషయంపై వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు రిలే.నిహార దీక్షలు చేపట్టారు ఈ యొక్క కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వేలాది ఎకరాలు రాజకీయ నాయకులు భూ కబ్జాదారులు అక్రమంగా రాత్రులకు రాత్రులు భూమి చదును చేసుకుని దొంగ ట్రాన్స్ఫర్లు బిగించి దొంగ కరెంటు లైన్లు లాగించుకుని పేదల కడుపు కొట్టారని ఇదంతా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ భూములను పేదలకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు వారం రోజుల్లో రిలే నిరాహార దీక్ష లు చేపడుతున్న పేదలకు కచ్చేతమైన రెవెన్యూ అధికారులు హామీ ఇవ్వకపోతే ఈనెల 20వ తేదీ సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు అక్కేమ్ గుండ్ల రెవెన్యూ పొలంలో మండలంలోని ఆమగంపల్లె ఇటుకలపాడు వరికుంట్ల



సావిశెట్టిపల్లె నాయన పల్లె కోడిగుడ్లపాడు బాలాయపల్లె గ్రామాల పేద ప్రజలు గత పది సంవత్సరాల నుండి భూమి సాగు చేసుకుంటున్నారు .వాటికి కూడా పట్టాలు ఇవ్వమంటే రెవెన్యూ అధికారులు నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నారని ఆయన అన్నారు రెవెన్యూ అధికారులు ఇలానే నిర్ల నిర్లక్ష్యం చేస్తే ఈనెల 20వ తేదీ ముట్టడి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ జిల్లా కమిటీ సభ్యులు పోలయ్య. వరికుంట్ల బాబు. వీరయ్య .సుదర్శన్ బాబు వెంకటేష్. కిరణ్ .తదితరులు పాల్గొన్నారు మొదటి రోజు రిలే నిరాహార దీక్షలో రవణమ్మ. స్మైలీ వెంకట సుబ్బమ్మ .ఊర సుబ్బమ్మ. సుధా మేరమ్మ. బాబు. కిరణ్. ప్రశాంత్. వర కుమార్. సాగర్. తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలికల దినోత్సవం

### లింగ నిర్ధారణ తెలిపితే చట్టరీత్యా జైలు శిక్ష

**పులివెందుల, మేజర్‌న్యూస్:** డాక్టర్. స్నేహ ప్రత్యూషా ఆధ్వర్యంలో డిప్యూటీ ఎచ్ఇఓఆర్ ప్రసన్న లత మున్సిపల్ పరిధిలోని అంకాలమ్మ పాఠశాల నందు అంతర్జాతీయ బాలికల దినోత్సవం, పిసిపిఎన్‌డిటి యాక్ట్ పై అవగాహన కల్పించడమైనది. ఈ సంవత్సరం యొక్క థీమ్ " భవిష్యత్తు కోసం బాలికల దృష్టి" అనే థీమ్‌తో ముందుకెళ్లడం జరుగుతుంది. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు లింగ అసమానత్వం, బాల్య వివాహాలు, విద్య మరియు ఆరోగ్య హక్కుల సాధించడం ఈరోజు యొక్క ముఖ్య ఉద్దేశం. బాలికల సాధికారికతకు సవాళ్లు అయిన లింగ వివక్షత లేకుండా చూడటం అవసరం, పి సి పి ఎన్ డి టి యాక్ట్ ద్వారా లింగా నిర్ధారణ తెలిపితే చట్టరీత్యా ఐదు సంవత్సరాల జైలు శిక్ష పదివేల జరిమానా విధించబడే చట్టం పకడ్బందీగా అవలంబించాల్సి ఉంది. పేదరికం పెద్ద అడ్డంకి . చదువు పట్ల ఆవశ్యకతను కల్పించి తొందరగా పెండ్లి లేకుండా హింస వేధింపుల గురికాకుండా చూడటం, మాట్లాడుతూ బాల్యవివాహాలను రూపుమాపటం అత్యవసరం, విద్యాసంస్థలందు సెక్సువల్ అరాస్మెంట్ లేకుండా చూడటం అవసరం, ప్రభుత్వాలు కల్పించే ఆర్థికపరమైన సమానత్వాన్ని అందరికీ అందేటట్లు చేయటం, బాలికల ఆరోగ్యం పట్ల అన్ని రకాల ఉచిత సేవలు అందించటం, రక్తహీనత లేని సమాజ స్థాపన నిర్మించటంతో బాలికలు కన్న కలలు మంచి ఆరోగ్యంతో అధిరోహించవచ్చని



తెలిపారు. హానికరమైన సాంస్కృతిక పద్ధతులను రూపుమాపటం,మో"గు తప్పనిసరి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. కావున బాలికల సాధికారికత కోసం బాలికల విద్యపై పెట్టుబడి పెట్టండి, వారి ఎదుగుదలకు ఉన్నత స్థితికి దోహదపడాలని తెలిపారు. కావున అందరం కలిసి ఆడపిల్లలందరికి అభివృద్ధి చెందడానికి అవకాశం ఉన్న సమాజాన్ని సృష్టిద్దాం. అని తెలిపారు. ఈ పాఠశాల ఎచ్ మ్, మరియువైద్య సిబ్బంది మరియు ఆశాలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల అభివృద్ధి అధికారి జె.సుబ్బారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్ లు పేర్కొన్నారు.సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి.జి.ఆర్.ఎస్)కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను త్వరగా పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ దువ్వూరు సెక్టార్ సూపర్వైజర్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండోలో సిల్వర్ మెడల్ సాధించిన శిరిడి సాయి విద్యార్థిని



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి టైక్వాండలో సిల్వర్ మెడల్ సాధించి న శ్రీ శిరిడి సాయి విద్యార్థిని సంజీవ లహరి. అక్టోబర్ 11 మరియు12 వ తేదీలలో బాపట్ల జిల్లా పేటెర్లోని జడ్పీహెచ్ఎస్ లో జరిగిన రాష్ట్రస్థాయి 69వ ఎస్‌జిఎఫ్ఐ (స్కూల్ గేమ్స్ నేషనల్ ఆఫ్ ఇండియా) అండర్-14 బాలికల విభాగంలో దువ్వూరులోని శ్రీ షిరిడి సాయి హై స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న కె. సంజీవ లహరి రాష్ట్రస్థాయిలో రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించిందని విన్ టైక్వాండో స్పోర్ట్స్ అకాడమీ కోచ్ మరియు మాస్టర్ మారుగాని సుధీర్ కుమార్ తెలిపారు. ఈ విజయం పట్ల శిరిడి సాయి హై స్కూల్ కరస్పాండెంట్ సి ఎల్ యన్ లోకేష్ హెడ్మాస్టర్ యం. మస్తాన్, ఏఓ నరేష్, మరియు తల్లిదండ్రులు విజయం పట్ల హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఇకముందు జరగబోయే పోటీలలో జాతీయస్థాయిలో మెడల్ సాధించి జిల్లా పేరును నిలబెడతానని క్రీడాకారిణి లహరి ఆశాభావం వ్యక్తం చేశారు

# డిబిసిడబ్ల్యూఓను సస్పెండ్ చేయాలి

**కడప జిల్లా జాయింట్ కలెక్టర్ అతిధి సింగ్ కు ఆర్ ఎస్ యు వినతి - హాస్టల్ విద్యార్థులకు పోషక ఆహారం ఎక్కడ**

**ఆర్ఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండంనాటి ప్రశాంత్ డిమాండ్**

**కడప ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న డిబిసిడబ్ల్యూ అంజలను వెంటనే సస్పెండ్ చేయాలని ఆర్ఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండంనాటి ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లాకు డిబి సి డబ్ల్యూ అంజల వచ్చినప్పటి నుంచి ఇప్పటికి 25 మంది కడప జిల్లాలో హెచ్ డబ్ల్యు ఓల్గా విధులు నిర్వహిస్తున్నారని ఇందులో దాదాపు 15 మందికి పైగా షోకాస్ నోటీసులు ఇచ్చి వార్డులను బెదిరించి భయపెట్టి మిమ్మల్ని సస్పెండ్ చేయకుండా ఉండాలంటే మాకు డబ్బులు ఇవ్వాలని కడప నగరం లో పనిచేస్తున్న ఒక వార్డెన్ మధ్యవర్తిగా పెట్టి ఇష్ట సారంగా డబ్బులు వసూలు చేస్తా ఉందని ఆయన అన్నారు. కడప జిల్లాలో ఉన్న మూడు డివిజన్ ప్రాంతాలు ఉండగా ముగ్గురు ఏబిసిడబ్ల్యూ వాళ్ల ద్వారా డబ్బులు వసూలు చేయడం జరుగుతోంది.ముఖ్యంగా చూసుకుంటే ఈ మధ్యకాలంలో మైదుకూరు నియోజకవర్గం బీసీ హెచ్ డబ్ల్యు ఓకు డిబిసిడబ్ల్యూ మేము జారీ చేసి వివరణ కోరింది. వాటిని వివరణ ఇవ్వగా మాకు సంబంధం లేదు అనే విధంగా వ్యవహరించడంతో ఆ వార్డెన్ మన స్థాపానికి గురవడం జరిగింది. వెంటనే ఒక వార్డెన్ జోక్యం చేసుకొని డి బి సి డబ్ల్యూ కు లంచం ఇప్పిచ్చాడనే ఆరోపణలు కూడా ఉన్నాయన్నారు. సంక్షేమం చూడాల్సిన అధికారులే లంచాలకు పాల్పడితే విద్యార్థులకు పోషక ఆహారం ఏ



విధంగా అందుతుందని ఆయన అన్నారు.ఇప్పటికే కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టల్ విద్యార్థుల సంఖ్య తగ్గుతా ఉన్నా కూడా వీళ్లు ఈ విధంగా చేయడం చాలా బాధాకరమైన విషయమని విద్యార్థులకు పోషకాహారం అందాలంటే వార్డెన్లు నిస్వార్ధంగా మెనూ ఫాలో కావాల్సిన అవసరం ఉందని. అధికారులకు లంచాలు ఇచ్చుకోవాలంటే విద్యార్థుల పొట్ట కొట్టక తప్పదని వార్డెన్లు బహిర్గతంగా చెప్తున్నారు.కావున వెంటనే డి బి సి డబ్ల్యూ ఓ అంజల గారి నీ సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రేపు శ్రీ కాశీవిశ్వనాధ స్వామి దేవస్థానంలో బహిరంగ వేలం పాట

**చెన్నూరు, మేజర్న్యూస్:** మండలంలోని శివాలపల్లిలో వెలసిన శ్రీ కాశీవిశ్వనాధ స్వామి దేవస్థానంలో ఉన్నత అధికారుల సమక్షంలో టెంకాయలు విక్రయానికి బహిరంగ వేలంపాట రేపు మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి కే.శ్రీనివాసులు తెలిపారు.అక్టోబర్ 22,2025 నుంచి సెప్టెంబర్ 30,2026 వరకు యేడాదిపాటు టెంకాయలు విక్రయం చేపట్టవచ్చని తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనాలనే వారు రూ.50,000 వేలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలన్నారు.అలాగే స్వామివారికి భక్తులు సమర్పించు తలనీలాలు అక్టోబర్ 22 2025 నుంచి సెప్టెంబర్ 30,2026 వరకు యేడాదిపాటు పోగుచేసుకోనెందుకు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. పాల్గొనాలనే వారు రూ.50,000 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చున్నారు.వివరాలకు 9989793906 సంప్రదించాలని తెలిపారు.

## సి.కె.దిన్నె. హై స్కూల్లో "అంతర్జాతీయ బాలికల దినోత్సవం"



చింతకొమ్మదిన్నె, మేజర్న్యూస్: చింతకొమ్మదిన్నె హై స్కూల్ ప్రాంగణంలో సోమవారం "అంతర్జాతీయ బాలికల దినోత్సవం" సందర్భంగా "బాలికగా నాతోనే మార్పు" అనే థీమ్తో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి బాలికలను ప్రత్యేకంగా సమావేశపరచి, వారికి బాలికల ప్రాథమిక హక్కులు, విద్యా ప్రాధాన్యత, పోషకాహారం, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, బాల్య వివాహ నిషేధ చట్టం, సైబర్ సెక్యూరిటీ, మరియు చైల్డ్ హెల్ప్లైన్ నంబర్ 1098 వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించబడింది.ఈ కార్యక్రమం ద్వారా బాలికల్లో ఆత్మవిశ్వాసం, జ్ఞానం, సురక్షిత భవిష్యత్తు పట్ల అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీదేవి, లక్ష్మీదేవి, హై స్కూల్ హెడ్ మిస్సెస్ శోభ , ఉపాధ్యాయులు,అంగన్వాడి కార్యకర్తలు, బాలికలు పాల్గొన్నారు.

## ముగిసిన జీఎస్టీ 2.0పై అవగాహన సదస్సులు




**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** స్థానిక కొర్రపాడు రోడ్డు లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో అక్టోబర్ 7 నుండి 13 వరకు జీఎస్టీ 2.0పై సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ అనే అంశంపై అవగాహన కార్యక్రమాలు సోమవారం ముగిశాయి. అందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం మరియు వకృత్వ పోటీలు నిర్వహించగా, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సోమవారం బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి. గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ 2.%ూ% యొక్క ప్రయోజనాలు విద్యార్థులకు మరియు ప్రజలకు తెలియచేయాలనే ఉద్దేశ్యంతో వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. విద్యార్థులకు 2.%ూ% యొక్క ప్రయోజనాలు మరింతగా తెలియచేయాలనే ఉద్దేశ్యంతో జీఎస్టీ అసిస్టెంట్ కమీషనర్ ని మరియు మునిసిపల్ కమీషనర్ ని కూడా ఆహ్వానించి, వారిచే ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించామని ప్రిన్సిపాల్ వివరించారు. అంతేకాకుండా ప్రతి తరగతిలో అధ్యాపకులు కూడా జీఎస్టీ 2.%ూ% ప్రయోజనాలు మీద పిపిటి ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జీఎస్టీ 2.0 కార్యక్రమాలు నిర్వహించడానికి ఒక కమిటీని వేసి, సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ సూచనల ప్రకారం అన్ని కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలియచేశారు. కమిటీ కన్వీనర్ గా మంజునాథ్, సభ్యులుగా మురళీ కృష్ణ, నరేంద్ర, స్వాతి అన్ని కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమంలో అందరు అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, అన్ని కార్యక్రమాలను జరిపించినందుకు ప్రిన్సిపాల్ అందరికి కృతజ్ఞతలు తెలియచేశారు.

## ప్రతిపక్షం పాత్ర వైసీపీ వారు పోషించలేరా

**టిడిపి మాజీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి**




**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** ప్రొద్దుటూరులో ప్రతిపక్షం పాత్ర వైసీపీ వారు పోషించలేరా అని టిడిపి మాజీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం స్థానిక ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎగ్జిబిషన్ పై తాను ప్రశ్నించాలంటున్న వైసీపీ నాయకులు, గతంలో తాను ప్రతిపక్షంలో వుండగా ధర్నా చేసిన విధంగా రాజ్యాంగ బద్ద పదవులలో, మాజీ ఎమ్మెల్యే గా వున్న వ్యక్తులు ప్రజల పక్షాన ఎగ్జిబిషన్ ని సందర్శించి నిరసన వ్యక్తం చేయలేరా అన్నారు. తాను ఏ రాజ్యాంగ బద్ద పదవిలో లేకున్నా గతంలో ప్రజల కోసం పోరాడానని గుర్తు చేశారు. ఇప్పుడు వారు ప్రతిపక్షం పాత్ర పోషించలేకున్నా చెబితే తానే పోషిస్తునానని వివరించారు. ప్రశ్నించలేని ప్రజల పక్షాన ప్రతిపక్షం ప్రశ్నించాలని దానిని విస్మరించడం సరికాదన్నారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గతంలో చెప్పినట్లు డిఎడబ్ల్యూ, మహర్షి స్కూల్ పై ఫిల్ ఏమైందని ప్రశ్నించారు. డిఎడబ్ల్యూ, మహర్షి స్కూల్ పై వారి చర్యలేమిటో తెలపాలన్నారు.

## పగటివేషదారులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలి



**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** స్థానిక శ్రీరాములు పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో సోమవారం సంస్కృతి సేవాసమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి పగటివేషాల వాళ్ళను సత్కరించి,ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ పొట్టకూటి కోసం శ్రీరాముడు, హనుమంతుడు, అర్ధనారీశ్వర, జాంబవంతుడు మొదలైన పగటి వేషాలు వేసి పది రోజులు ఊరిలో తిరుగుతూ పద్యాలు ఆలపించి పదకొం డవ రోజున దాన ధాన్యాలు సేకరించుకొని జీవనం సాగిస్తుంటారన్నారు. పూర్వం రాజులు, ఐశ్వర్యవంతులు వీరిని ఆదరించేవారని నేడు వీరికి ఆదరణ కరువైందన్నారు. మన దేశ సంస్కృతిని కాపాడుతున్న వీరికి తోడ్పడటం ప్రభుత్వ కర్తవ్యమని అలంటి వీరికి సంస్కృతీ సేవా సమితి ద్వారా వీరికి తోడ్పాటును అందించడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. వారిని మర్యాద పూర్వకంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో భాగవతార ఎడవల్లి రమణయ్య, గండికోట షేక్షావల్లి తదితరులు పాల్గొన్నారు.

## గీతం బాలికల జూనియర్ కాలేజీలో ఆడపిల్లల రక్షణపై అవగాహన సదస్సు



**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** బాలికను కాపాడండి కాంపెయిన్ లో భాగంగా స్థానిక గీతం బాలికల జూనియర్ కాలేజీ నందు సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీత మాట్లాడుతూ బాలికను కాపాడండి అనేది సమాజంలో ఆడపిల్లల రక్షణ, విద్య, సమాన హక్కులు కోసం నడిపే ఉద్యమమని, ఆడపిల్ల పుట్టినప్పటి నుండి ఆమె జీవితం విలువైనదని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నది దీని ప్రధాన లక్ష్యం. కొన్ని ప్రాంతాల్లో ఆడపిల్ల పుట్టడం పట్ల అసహనం ఉండటం, పుట్టకముందే అమ్మాయి గర్భం తీసేయడం,విద్యా లోపం, పేదరికం, మగాధిక్య భావన,పిల్లల వివాహాలు, బాలికలపై హింస, అన్యాయమని, ఎందుకు బాలికను కాపాడాలి అంటే ఆమె కుటుంబానికి ఆనందం, ఆశలు తెస్తుందని, ఆమె తల్లి, వైద్యురాలు, శాస్త్రవేత్త, స్నేహితురాలు, నాయకురాలు అవ్వగలదని ,సమాజ అభివృద్ధి కోసం ఆడపిల్లల సహకారం అత్యవసరం అని, పురుషులు మహిళలు సమానంగా ఉన్నప్పుడు మాత్రమే సమాజం సమతుల్యం అని, బాలికల కోసం చేయాల్సినవి ఏవనగా ప్రతి బాలికకు విద్యా హక్కు కల్పించాలని, బాల్య వివాహాలను అడ్డుకోవాలని, పిల్లల రక్షణ చట్టాలు అమలు చేయాలని, సమాజంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం లో కాలేజీ ప్రిన్సిపాల్ జయరాముడు, వైద్యాధికారి డాక్టర్ హిమబిందు, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, శోభారాణి, సిఓ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## ఆరుద్ర నక్షత్రం సందర్భంగా హెూమాలు



**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** స్థానిక అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా సోమవారం ఆలయ ఈ.ఓ.మరియు సహాయ కమీషనరు జే.వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో అర్చక స్వాముల బృందంతో శాస్త్రోక్తంగా హెూమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాతః కాలం నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, మృత్యుంజయ మహా హెూమాలు ఘనంగా నిర్వహించారు.

## ఈనెల 18 19 తేదీలలో శ్రీశ్రీశ్రీ హజరత్ మహబూబ్ సుభాని స్వామి ఉరుసు మహోత్సవం



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని ఎగువ తమల పల్లె గ్రామం లో వెలసిన ఉన్న శ్రీశ్రీశ్రీ హజరత్ మహబూబ్ సుభాని స్వామి వారి దర్గా నందు గత 48 సంవత్సరాల నుండి భక్తుల కోరికలు నెర వేరుస్తూ గ్రహ. భూత.. పిశాచముల కలవారికి బాధలను శరీరక మానసిక బాధలను తొలగిస్తూ భక్తుల యొక్కనీ రాజనములు అందుకుంటున్న శ్రీ శ్రీ శ్రీ హజరత్ మహబూబ్ సుభాని స్వామివారి ఉరుసు మహోరీత్సవ అక్టోబర్ 18 వ తేదీ శనివారం గంధం 19వ తేదీ ఆదివారం ఉరుసు రాత్రి 9 గంటలకు గొప్ప ఖవలి కలదు మౌలాలి స్వామి దర్గ నుండి ఆదివారంపూల భాషక ములతో రాత్రి 9 గంటలకు మేళ తాళాలతో ఊరేగింపు అక్టోబర్ 18వ తేదీ మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం కలదు అని గ్రామ ప్రజలు ఎస్బీబీ సైద్ మియా ఎస్ ఎం సైదా ఎస్పి పీరవలి పెద్ద మాబు ఎస్పీ సత్తార్ ఎం రసూల్ అహ్మద్ భాషా ఎస్‌ఎం భాష ఎస్ ఎం అబ్దుల్ డీలరు షేక్ దాదా హ యత్ సైద్ పీరా టెంట్ హౌస్, చికెన్ భాష, అలీ భాష, గ్రామ ముస్లిం ఎస్పి షరీఫ్ ప్రజలు తెలియజేశారు.

## స్మార్ట్ కిచెన్‌కు భూమిపూజ, పాఠశాల - ఆలయ పనులపై నేతల పరిశీలన



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్మార్ట్ కిచెన్ నిర్మాణానికి సోమవారం భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేంపల్లి మండల టిడిపి పరిశీలకులు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, లింగాల మండల ఇన్చార్జి దేవ రెడ్డి సంజీవరెడ్డి, లింగాల మండల కన్వీనర్ యమ్మనూరు విశ్వనాథరెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అజ్జుగుట్టు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ కిచెన్ నిర్మాణానికి సుమారు 38 లక్షల వ్యయంతో నిర్మించబోయే ఈ స్మార్ట్ కిచెన్ ద్వారా మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందుబాటులోకి రానుందని ఆయన అన్నారు. పంచాయతీరాజ్ అధికారి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ కిచెన్ పనులను రెండు నెలల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలను ఇచ్చినట్లు ఆయన అన్నారు. ఎంఈఓ 1 విశ్వనాథ్ రెడ్డి, ఎంఈఓ 2 రామకృష్ణయ్య లింగాల మండలంలో ఆగిపోయిన ప్రభుత్వ పాఠశాలను పునర్నిర్మాణం చేయాలని టిడిపి నేతలతో కోరగా అనంతరం లింగాలలో ఆగిపోయిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం పనులను నేతలు పరిశీలించారు. పాఠశాల నిర్మాణాన్ని త్వరలోనే పునఃప్రారంభించేలా కృషి చేస్తామని సంజీవ్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి వారికీ హామీ ఇచ్చారు. అలాగే ఎగువ లింగాల ప్రజలు ఆ గ్రాములో శ్రీ సీతారామ స్వామి ఆలయానికి చుట్టూ కాంపౌండ్ వాల్ కావాలని ఆ గ్రామ ప్రజలు నాయకులను అడగగా వెంటనే స్పందించి లింగాల మండలం ఇన్చార్జి దేవి రెడ్డి సంజీవరెడ్డి, లింగాల మండల కన్వీనర్ ఎమ్మనూరు విశ్వనాథరెడ్డి, టిడిపి నాయకులు, పురుషోత్తం రెడ్డి, గంగాధర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, తిరుపాల్రెడ్డి కలసి ఆ గ్రాములో శ్రీ సీతారామ స్వామి ఆలయానికి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించేలా కృషి చేస్తామని వారు గ్రామస్తులకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పులివెందుల మార్కెట్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్,సొసైటీ చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి, గురివిరెడ్డి, గంగిరెడ్డి, రాఘవరెడ్డి, శేఖర్ రెడ్డి,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రోడ్ల పనులు పునః ప్రారంభం

### జనసేన నేత దాసరి రవిశంకర్




**వేంపల్లె, మేజర్‌న్యూస్:**అర్ధాంతరంగా ఆగిపోయిన వేంపల్లె పట్టణంలోనీ ప్రధాన రోడ్ల పనులు పునః ప్రారంభమైనట్లు జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. సోమవారం పనులను సంబంధిత కాంట్రాక్ట్ తో కలిసి పరిశీలించారు. పనులు ప్రారంభంపై ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. గత 20 నెలల నుంచి పనులు ఆగిపోయి, ప్రయాణికులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## కల్తీ మద్యానికి, బెల్టు షాపులకు నిరసనగా మహిళలు నిరసనర్యాలీ,



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** కల్తీ మద్యానికి, బెల్టు షాపులకు నిరసనగా మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ నుండి స్థానిక ఎక్సైజ్ కార్యాలయం వరకు మహిళలు సోమవారం పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించి ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం అందించారు. కూటమి ప్రభుత్వం అండతో రాష్ట్రంలో కుటీర పరిశ్రమలుగా ఏర్పడి నకిలీ మద్యం తయారీ కేంద్రాలు నడుపు తున్నారని, ఎన్ బ్రాండ్ కల్తీ మద్యం నిలిపివేయాలని మహిళలు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో ఎరువులు, నిత్యవసరాలతో సహా ప్రతిదీ కల్తీ జరుగుతుందని అన్ని వాటిల్లో కల్తీ జరుగుతున్న పటించు కోకుండా కూటమి ప్రభుత్వం కల్తీ ప్రభుత్వం లాగ తయారైనదని మహిళలు మండిపడ్డారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కల్తీ మద్యాన్ని, బెల్టు షాపులను నివారించకపోతే మహిళలంత కలసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేయడానికి కూడా వెనకాడమని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మున్సిపాలిటీ మహిళ అధ్యక్షురాలు మాబాబు జాన్ , కడప జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ కిరణ్మయి , 11 వార్డు కౌన్సిలర్ పిల్లి ఇంద్రియ రాణి, పట్టణ అధ్యక్షుడు కేపీ లింగన్న, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భరత్ కుమార్ రెడ్డి, షరీఫ్,6 వార్డు షరీఫ్, దస్తగిరి, దువ్వూరు మండల కన్వీనర్ ఇర్గం రెడ్డి శంకర్ రెడ్డి, కాజీపేట మండలం నాయకులు రాఘవ, మురళి, చాపాడు ఎంపీపీ లక్ష్మయ్య, మైదుకూరు వైస్ ఎంపీపీ రఘురామిరెడ్డి మరియు మాజీ జిల్లా జాయింట్ సెక్రెటరీ గోవిందు రవి శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన గాలి సుస్థిరాభివృద్ధికీ సంకేతం

### ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్వచ్ఛమైన గాలి సుస్థిర అభివృద్ధికి సంకేతమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. సోమవారం కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, ఆరోగ్యకరమైన దేశం అదే సంపన్న దేశం, పర్యావరణ ప్రగతి సుస్థిర అభివృద్ధి నినాదాలు చేసి ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఓబుల్ రెడ్డి, అధ్యాపకులు వినోద్, సుధాకర్, రాజారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులో కార్పొరేట్ విద్య

### అశోక్ రెడ్డి విద్యాసంస్థల కరస్పాండెంట్ అమర్నాథరెడ్డి

**కాశినాయన, మేజర్‌న్యూస్:** మండలంలోని సగిలేటి ఒడ్డున ఆహ్లాదకరమైన వాతావరణంలో అందరికీ అందుబాటులో కార్పొరేట్ స్థాయిలో పేద విద్యార్థులకు విద్యనందిస్తూ అలాగే ప్రజల ఆదిరాభిమానాలు పొందుతున్న ఏకైక సంస్థ అశోక్ రెడ్డి విద్యాసంస్థలనీ కరస్పాండెంట్ అమర్నాథ్ రెడ్డి అన్నారు. కాశినాయన మండలం జిల్లాలో మారుమూల మండలం కొండ ప్రాంతం కావడంతో ఈ ప్రాంతంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీష్ భాష పై మక్కువ కలిగే విధంగా పాఠశాలను ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ బీఈడీ విద్యార్థులు మరియు దూర ప్రాంతం నుండి విద్యార్థులు వచ్చి హాస్టల్ లో ఉండి విద్యను అభ్యసిస్తున్నారు. ప్రతి సంవత్సరం 10వ తరగతి ఫలితాలు మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు విద్యా సంస్థకు మంచి పేరు తీసుకొస్తున్నారని వారు తెలిపారు.

## వై.వీయూ వీ.సీ.ని కలిసిన టీఎన్ఎస్ఎఫ్ నాయకులు



పెండ్లిమర్రి వై.వి.యూ.. మేజర్‌న్యూస్ : యోగి వేమన విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ గారిని సోమవారం తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ పరిధిలోని విద్యార్థులకు వెంటనే ఉపాధి అవకాశాలు లభించే కోర్సులు తీసుకురావాలని ఉపకులపతి దృష్టికి తీసుకువెళ్లారు.వైవీయూలో నెలకొన్న పలు సమస్యలపై వినతిపత్రం అందించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. వీసీ రాజశేఖర్ గారు మాట్లాడుతూ వర్సిటీలో నెలకొన్న సమస్యలను తక్షణం పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ వైవీయూ అధ్యక్షుడు భరత్ సింహా, అమృత్ కుమార్, సాయి రెడ్డి, గంగన్న, ప్రభు, బెంజిమెన్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల విజ్ఞాన సదస్సులో మా విద్యార్థులకు ప్రతిష్ఠాత్మక అవార్డులు

**రిమ్స్ కడప, మేజర్‌న్యూస్ :** హైదరాబాద్‌లో ఈ నెల 10 మరియు 11వ తేదీలలో నిర్వహించిన తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ 28వ రాష్ట్రస్థాయి విజ్ఞాన సదస్సు %-% 2025లో ప్రభుత్వ వైద్య కళాశాల కు చెందిన పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు ప్రాతినిధ్యం వహించి ప్రాముఖ్యత సాధించారు. ఈ సదస్సులో ద్వితీయ సంవత్సరం పీజీ విద్యార్థి డాక్టర్ దావూద్ సుహేల్ పెడగాగి విభాగంలో ద్వితీయ స్థానం సాధించగా, మొదటి సంవత్సరం విద్యార్థిని డాక్టర్ మైథిలి జర్నల్ క్రిటికల్ థింకింగ్ విభాగంలో తృతీయ స్థానం గెలుచుకున్నారు. వీరి విజయాల సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ జమున, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, మైక్రోబయాలజీ విభాగాధిపతి మరియు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నాగశ్రీలత ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ అవార్డులు సంస్థ ప్రతిష్ఠను మరింతగా పెంచినవిగా వారు పేర్కొన్నారు.

